ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

అక్టోబర్ 2, 2005

Entered



గాంధీ పుట్టిన దేశమా ....!?

ప్రేమకోసమై వలలోపడెనే...

మనసా...తెలుసా...



స్వేచ్ఛా జ్వాలగా మారిన యువకుడు

టర్నింగ్ పాయింట్



శాస్త్రాలు - విజ్ఞాన శాస్త్రాలు

విజ్ఞాన వీచిక

హ్యాపీ బర్త్ డే

(2.10.2005 నుంచి 8.10.2005 వరకు)

బి. ఆర్తి
1సం॥, 2.10.2004
దేవి-సన్నీబాబు
పాడేరు-విశాఖ

అర్షద్ అలిబేగ్
6సం॥, 2.10.1999
షంషాద్-జాఫర్‌బేగ్
పీలేరు-చిత్తూరు

కె. గాంధి
3సం॥, 2.10.2002
నిర్మల-నాగేశ్వరరావు
తూటికుంట్ల-ఖమ్మం

ఎం. సుకుమార్
అక్టోబర్-2
విజయలక్ష్మి-వెంకటేశ్వర్లు
సదాశివపురం-ఖమ్మం

జి. వర్ష
8సం॥, 2.10.1997
రజని-శ్రీనివాస్
మాధవరం కలాన్-నల్లగొండ

సచిన్
1సం॥, 4.10.2004
ధనలక్ష్మి-సుదర్శన్
నిజామాబాద్

పి. గ్రేసి సౌమ్య
2సం॥, 5.10.2003
నాగమణి-వెంకన్న
జంగారెడ్డిగూడెం-ప॥గో॥

ప్రజ్ఞశ్రీ
రేణుక-శ్రీనివాసరావు
ఎర్రుబాలెం

జయేష్‌రెడ్డి
2సం॥, 4.10.2003
పుష్పలత-రవీందర్‌రెడ్డి
భద్రాచలం-ఖమ్మం

ఎన్. మేఘన
9సం॥, 4.10.1996
కాంచన-సోమయ్య
కవాడిగూడ-సికింద్రాబాద్

ఎం.డి. అర్షద్
1సం॥, 7.10.2004
నూర్జహాన్ బేగం-అన్వర్
కున్సి-మ॥నగర్

బి. ఉపేంద్రకుమార్
4సం॥, 7.10.2001
శిరీషారాణి-రామ్‌కుమార్
అనకాపల్లి-విశాఖ

శ్రీహేమ్‌రాజ్
అక్టోబర్-8
సుజాత-బుష్యేంద్రకుమార్
కనిగిరి-ప్రకాశం

తన్మయి
రజని-ప్రవీణ్
మౌలాలి-హైదరాబాద్

సిహెచ్. దీక్షిత
ఉమ-హరీందర్
భాబన్‌సాయి-నల్లగొండ

డి. అనీషా
స్వరూప-సత్యనారాయణ
రావినూతల-ఖమ్మం

ఎం. శ్రీజిత(బన్ని)
అనిత-అంజిరెడ్డి
ఆలేరు-నల్లగొండ

ఈ కాలం అతిథి

ఇవేం విలువలు?

మన అతిథి గురించి...

పేరు	: పొత్తూరి వెంకటేశ్వరరావు
పుట్టిన తేదీ	: 8-2-1934
విద్య	: బిఎస్సీ
వృత్తి	: జర్నలిజం
నచ్చిన వ్యక్తి	: జవహర్‌లాల్ నెహ్రూ
నచ్చని అంశం	: హిపోక్రసీ
హాబీ	: రీడింగ్

బ్రిటీష్ లేబర్ పార్టీ వామపక్ష నాయకుడు అనూరిన్ బెవాన్ (1893-1960) "రాజకీయం అంటే నీతి నిజాయితీల రంగం స్థలమని నేనెప్పుడు అనుకోలేదు. ఇందులో ఉండేది ప్రయోజనాలేగాని నీతి నియమాలు కాదు !" అన్నారు.

నాయకుల స్వప్రయోజనాలే పరమార్థమైన చోట నీతి నియమాల కోసం అన్వేషించడం పొరపాటే అవుతుంది. అశ్రిత పక్షపాతాన్నీ, బంధుప్రీతినీ అవినీతిగా ఎవరూ చూడటం లేదు. అవినీతికి పాల్పడితే చట్టరీత్యా చర్య తీసుకొనవచ్చు.

కడచిన అర్థశతాబ్దిగా ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతీ ముదిరి భారత రాజకీయ రంగంలో వారసత్వ రాజకీయాలు ఎక్కువ అవుతున్నాయి. స్వాతంత్ర్య పోరాటకాలంలో మోతీలాల్ నెహ్రూ తన కుమారుడి రాజకీయాలలో ప్రోత్సహిస్తే ఎవరూ ఆక్షేపించలేదు. అప్పట్లో రాజకీయాలంటే త్యాగాలే గనుక "వారసత్వం" అభ్యంతరకరం కాలేదు. అత్యున్నతమైన ప్రధాని పదవిని నెహ్రూ చేపట్టడం వివాదాస్పదం కాలేదు. ఆయన బ్రతికి ఉండగా "నెహ్రూ తరువాత ఎవరు ? అనే చర్చ చాలా జరిగింది. అప్పుడు "ఆయన తరువాత ఇందిరా గాంధీయే ప్రధాన మంత్రి" అవుతారని గాని, కావాలని గాని ప్రకటనలు చేసినవారు లేరు. కాని నెహ్రూ ఆమెను వర్కింగ్ కమిటీలో వేసినప్పుడు కొందరు ఊహాగానాలు చేసినమాట నిజం. ఏమైనా, నెహ్రూ తరువాత లాల్ బహదూర్ శాస్త్రి ప్రధానమంత్రి అయినారు గాని ఇందిరాగాంధీ కాలేదు ! ఆమె కాలంలో మాత్రం తన చిన్న కుమారుడు సంజయ్ గాంధీ "భవిష్యత్తు కలిగిన నాయకుడు, వారసుడు" అని అంతా అనుకొనేలా చేశారు. విమానం కూలకపోతే ఆయన ప్రధాన మంత్రి అయ్యేవారేమో! విమానాలు నడపడంలోనే గాని, ప్రభుత్వం నడపాలన్న కోరికలేని ఆయన అన్న రాజీవ్ గాంధీ అనుకోకుండా ప్రధానమంత్రి పదవి చేపట్టవలసి వచ్చింది. రాజీవ్‌గాంధీ అకాల మృత్యువాత పడినప్పుడు ఆయన భార్య సోనియా గాంధీ మీద ప్రధాన మంత్రి కావలసిందనే ఒత్తిడి వచ్చింది. కాని ఆమె ఇప్పుడు ప్రధానమంత్రి కంటే ఎక్కువ శక్తివంతమైన స్థానంలో ఉన్నారని అందరికీ తెలిసిన సంగతే. ఆమె కుమారుడు రాహుల్ ఇంకా పెళ్ళి కాని ముప్పదైదేండ్ల యువకుడు. "కావాలనుకుంటే పాతికేళ్ళ వయస్సు ఉన్నప్పుడే ప్రధాన మంత్రి అయ్యుండేవాడిని, ఎందుకులే అనుకున్నా..." అంటూ ఇటీవల మాట్లాడాడు. ఆ కుటుంబంలో పుట్టాడన్న యోగ్యత తప్పిస్తే ఇంత చిన్న వయస్సులో ఆయన ప్రధాన మంత్రి కావాలనే ఆలోచన ఎవరికైనా రావడమేమిటి ?

మోతీలాల్-జవహర్‌లాల్- ఇందిరాగాంధీ-రాజీవ్ వారసత్వం కొనసాగడం ఏ రాజకీయ విలువలను సూచిస్తుంది ? చట్టరీత్యా తప్పు కాకపోవచ్చునుగానీ ఇది రాజరికాన్ని వ్యతిరేకించిన ప్రజాస్వామ్య రాజకీయ పక్షాలు చేయవలసినా పనేనా ? ప్రజలు ఆలోచించవలసిన సమయం వచ్చింది. అదృష్టవశాత్తు ఈ ధోరణిని ప్రోత్సహించని కొన్ని రాజకీయ పక్షాలు, కొందరు రాజకీయ నాయకులు మనకు ఉన్నారు. అందుకే మన ప్రజాస్వామ్యం ఇంకా బ్రతికి ఉంది.

నెపోలియన్ వరుసగా యుద్ధాలను గెలుస్తూ తనకు ఎదురులేదనే స్థితిలో ఉన్నప్పుడు ఎడాపెడా తన చుట్టాలను యూరప్ దేశాలన్నింటా కీలకమైన పదవులలో ప్రతిష్ఠించాడు. అదేమని ఎవరైనా ఆక్షేపిస్తారేమోనని ముందుగానే "నేనేం చేసేది ? అలా నా వాళ్ళంతా గొప్పవాళ్ళు కనుక వాళ్ళనే నియమించవలసి వచ్చింది. నా కుటుంబంలో ప్రతి ఒక్కరూ మహా మేధావి కావడం నా తప్పు కాదు కదా!" అని సమర్థించుకొన్నాడట. నెపోలియన్లంతటి ఘనులు కాక పోయినా మనలో ఆయన వలె ఆలోచిస్తున్న నాయకులు చాలా మంది ఉన్నారు. వాళ్ళకు తగిన గుణపాఠం చెప్పడమా, మనల్ని మనం నిందించుకుంటూ కూర్చోవడమా ? కిం కర్తవ్యం ?

ఈ సంచికలో...

టపా ... 2
టర్నింగ్‌పాయింట్ ... 4
సలహాలు ... 5
ఇంటి సంగతులు ... 6
నేర్చుకుందాం..రా! ... 7
క్యాంపస్ చాట్ ... 10
సినిమా కబుర్లు ... 11
బాలనేస్తాలు ... 12
అట్టమీది కథ ... 14
తెంగ్లీషు ... 20
ఓ ఊరి కథ ... 21

సీరియల్ 13
మాధవి



ఇంకా...



మనసా తెలుసా 3
ప్రేమ కోసమై వలలో పడెనే పాపం పసివాడు

అప్పొద్దు...ఆస్తి కావాలి
కథ 18



ఆరోగ్యం ... 17
పప్పెట్ ఇంటర్వ్యూ ... 19
అవీ... ఇవీ 22
విజ్ఞానవీచిక ... 23
కొత్త పుస్తకాలు ... 24

టపా

అదరహో...

ఈ వారం "అట్టమీది కథ" 'ఇంజనీరింగ్ క్లాసులకు థర్డ్‌బెల్‌లో కాలేజీ క్యాంపస్‌లో కొత్త విద్యార్థులు హుషారుగా, చలాకీగా కన్పిస్తుంటారని వివరించారు. ఎదుటివారు తమను చిన్నచూపు చూస్తారేమోనని సామాన్య కుటుంబీకులు ఆత్మన్యూనతకు గురై తమ విలువైన సమయాన్నీ, డబ్బునూ వృధా చేసుకుంటారు. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను గొప్పకోసం ఇంజనీరింగ్ చదివిస్తున్నారు. మన దేశంలో దాదాపు 1342 ఇంజనీరింగ్ కళాశాలుంటే మన రాష్ట్రంలో 248 కళాశాలలున్నాయి. ఇంజనీరింగ్ చదివిన తరువాత నిరుద్యోగులుగా మిగిలిన వారు కొందరైతే, కాంట్రాక్టు ఉద్యోగాలు చేస్తూ జీవితాన్ని గడుపుతున్నవారు కోకొల్లలు. ఇది వాస్తవం. ఏదేమైనా.... అట్టమీద కథ అదరహో ఇంజనీర్ల కథ ఇదండహో

కర్రా వరప్రసాద్, యలమర్రు కండ్రిక

చక్కగా...

ఇంజనీరింగ్ విద్య ఎలా ఎండమావుల్లాగా ఊరిస్తోందో 'ఇంజ నీరింగ్ పాఠాలకు థర్డ్ బెల్'లో చక్క గా వివరించారు. ఇంజనీరింగు చదివినవారు రైల్వేలో గ్యాంగ్‌మన్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకుంటున్నారు. చాలా మంది ప్రయివేటు కంపెనీలో అతి తక్కువ జీతానికే పనిచేస్తున్నారు. నిరుద్యోగసైన్యంలో ఇంజనీర్లెక్కువగా ఉన్నారని చెప్పడం అతిశయోక్తి కాదు. యంత్రాలు మరమ్మత్తు చేయడంతో పాటు దరిద్రాన్ని పెంచిపోషిస్తున్న సమాజాన్నీ ఇంజనీర్లు మరమ్మత్తు చేయాలని రాయడం ఎంతో సమంజసం. తల్లిదండ్రులు హోదా కోసమే తమ పిల్లలను చదివించడం కన్నా దేశావసరాలకు అనుగుణంగా చదివించడమే నిజమైన విద్యని గ్రహించాలి.

మురళీధర్, విజయవాడ

మంచి హెచ్చరిక

మనుషుల మధ్య ఆప్యాయతానురాగాలు నానాటికీ తగ్గిపోతున్నాయి! ప్రతి పనినీ డబ్బుతో అంచనా వేయడం, ప్రతి విషయాన్నీ వ్యాపార ధృక్పథంతో ఆలోచించడం నేటి సమాజంలో కనిపిస్తోంది. ఈ వారం అతిధి... ప్రముఖ నవలారచయిత్రి శ్రీమతి వాసిరెడ్డి సీతాదేవి "డబ్బు సంస్కృతి పోవాలి!" అని చెప్పడం నేటి నవనాగరికులకు మంచి హెచ్చరిక! ఎన్నో ఉమ్మడి కుటుంబాలు "డబ్బు"ను సర్వస్వంగా భావించడం వల్ల అనేక ఇబ్బందులెదుర్కొంటున్నాయి.

జె. సుధాకరరావు, కాకినాడ

పత్రికకే టర్నింగ్

"టర్నింగ్ పాయింట్" శీర్షిక చాలా ఉపయుక్తంగానూ, విజ్ఞానదాయకంగానూ ఉంది. బుద్ధుడు సకల ఐశ్వర్యాలను కల్గిన వ్యక్తి... అలాంటి వ్యక్తి ఆత్మసిద్ధికి పూనుకోవడానికి కారణమేంటి? ఇలా టర్నింగ్ పాయింట్‌ను తెలియజేసే 'మరణం చూసిన మనస్సు' వ్యాసమందించిన ప్రజాశక్తికి అభినందనలు. మనిషిని తార్కికంగా ఆలోచింపజేసే ఇలాంటి విజ్ఞానదాయక శీర్షిక పత్రికకే టర్నింగ్ పాయింట్! ఇంకా గొప్ప గొప్ప వ్యక్తుల టర్నింగ్ పాయింట్‌ల కోసం ఎదురుచూస్తూ....

ఆర్. రాజావల్లి, హిమకుంట్ల

ఆలోచింపజేసేలా...

ఈ వారం మీ మా 'స్నేహ' అన్ని వారాలనూ మించి చాలా బాగుంది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రచురించిన "ఎన్నికలొచ్చేస్తున్నాయ్...జాగ్రత్త" అనే కథ ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసేలా ఉంది. ఈ కాలం ప్రేమ గురించి చెప్పిన 'మనసాతెలుసా'లో 'తొలి చూపులోనే' చాలా బాగుంది. నూతన్ ప్రసాద్ గురించి చాలా విషయాలు చెప్పారు. వచ్చే వారం మరిన్ని విషయాలు తెలుపగలరనాశిస్తున్నాం. టర్నింగ్ పాయింట్, ఇంటి సంగతులు, తెంగ్లీష్ చాలా బాగుంటున్నాయి. పదవినోదం లాంటివి ప్రచురించగలరని కోరుతున్నాం.



దేవులపల్లి నరేష్, నకిరేకల్

చాలా బాగున్నాయి

డైలీ పేపర్లలో "ప్రజాశక్తి" మేలయా...ఆదివారం మేగజైన్స్‌లో స్నేహ వేరయా... ప్రజాశక్తి అనుబంధం 'స్నేహ' చదవడం కోసం ఆదివారమెప్పుడొస్తుందాని ఎదురు చూస్తుంటాం. మాధవి సీరియల్, హ్యాపీ బర్త్‌డే, రుచి, మనసా తెలుసా శీర్షికలు చాలా బాగున్నాయి.

జె. జయరాజు, హెచ్ఎంటి, చింతల్

మనసా... తెలుసా?

తమ చుట్టూ ఉన్న పాత్రలను నమూనాగా తీసుకుని, ప్రేమా పెళ్లిళ్లపై స్పష్టమైన అవగాహన లేకపోయినా... ప్రేమించాలనీ, పెళ్లి చేసుకోవాలనీ యువత ఆవేశ పడుతోంది. కొంతమంది ఈ ఆవేశంలో చదువు, కెరీర్‌లను పక్కన పెడుతున్నారు. ప్రేమా పెళ్లిళ్ల కోసం చాలా మంది తమ జీవితాన్నీ, ఆశయాలనూ పణంగా పెడుతున్నారు.

హిప్నో కమలాకర్

కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్,

ఫోన్ : 9849130141

ప్రేమ కోసమై వలలో పడెనే పాపం పసివాడు

ప్రేమ...గురించి చర్చించేటపుడు పెళ్లి గురించి చెప్పకపోవడం డబ్బు లేకుండా వ్యాపారం చేయడం లాంటిదే! కాస్త ఊహ తెలిసిన ఏ పిల్లాడ్నడిగినా, ప్రేమ గురించి , పెళ్లి గురించి కొద్దో గొప్పో మాట్లాడగల్గుతాడు. ఈ రెండుపదాల వెనుక నేపథ్యాన్ని, విశ్లేషణను గురించి ఆలోచించే శక్తి సామర్థ్యాలు ఆ పిల్లలకు ఉండకపోవచ్చు.

తొందరపడి...

విచిత్ర మేమిటంటే ప్రేమ, పెళ్లి పదాల గురించి సరైన అవగాహన లేకముందే... యువతీయువకులు వీటిపై చాలా స్ట్రాంగ్ ఫీలింగ్స్‌ను ఏర్పరుచుకుంటారు. అఫ్‌కోర్స్... "ప్రేమ" అనే తత్వాన్ని(?) నిర్వచించాలనుకోవడం, అందరికీ అర్థమయ్యేలా బోధించాలనుకోవడం సాహసమే అవుతుందని మొదట్లో అనుకున్నాం. ఎందుకంటే... చాలామంది మేధావులు, అనుభవజ్ఞులు, తత్వచింతనాపరులు, రచయితలు, గ్రంథకర్తలు 'ఫలానాదే ప్రేమ' అని చెప్పడానికి విశ్వప్రయత్నం చేశారు. చివరకు 'తాము విఫలమయ్యాం' అని చాలా మంది రచయితలు, మేధావులు బహిరంగంగానే ఒప్పుకున్నారు. "ప్రేమ" అంటే రెండు మనసుల "కలయిక" అని, "సంగమం" అని, "రెండు ఆత్మల సంయోగం" అని పలురకాలుగా ఉదాహరణలు గుప్పించారే తప్ప... ఫలానా అంశాన్నే ప్రేమంటారని కచ్చితంగా తేల్చి చెప్పలేకపోయారు.

స్పష్టత లేకపోవడం

సామాజిక మనో విజ్ఞాన దృక్పథంతోను, ఆధునిక లైంగిక పరిశోధనా ఫలితాలతోనూ రంగరించి ప్రేమ పోకడలను నిర్వచించడానికి మనమింత వరకు ప్రయత్నించాం. ఈ ప్రయత్నం ప్రేమ రంగు, రుచి, వాసన వంటి భౌతిక ధర్మాలను స్పష్టీకరించడంలో పాక్షికంగానైనా సఫలీకృతం కాకపోయి ఉండవచ్చు. పిల్లల్లో... ముఖ్యంగా టీనేజిపిల్లల్లో తమతమ మనోభావాల తీరుతెన్నులను, ఉద్వేగాల ప్రకంపనాలనర్థంచేసుకోవడానికి ఈ ప్రయత్నం ఉపయోగపడిందని చెప్పగలను. ఇలాంటి విశ్లేషణాసామర్థ్యం లేకపోవడం వల్లనే టీనేజీపిల్లలు ప్రేమ, సంబంధిత భావాల పట్ల సరైన అవగాహనను ఏర్పరుచుకోలేకపోతున్నారు. ఫలితంగా తమ లక్ష్యాలను మర్చిపోతున్నారు. జీవితాన్ని చిన్నాభిన్నం చేసుకుంటున్నారు.

అసలు ఉద్దేశం...

పెళ్లి... ఇది "ప్రేమ"లా జటిలమైన పదం కాదు. ఆ మాటకొస్తే పెళ్లి ఒక పదం కానే కాదు. అది ఒక వ్యవస్థ. మానవుడు సంఘటిత జీవనం కోసం, ప్రాకృతిక లక్ష్యాలు దెబ్బతినకుండా అటు జీవధర్మాల సాధనకు, ఇటు సాంఘిక ధర్మాల సాధనకు రూపొందించుకున్న వ్యవస్థే వివాహవ్యవస్థ. పెళ్లి ద్వారా ఒక ఇంటివారయ్యే స్త్రీ పురుషులు తమ ప్రాకృతిక లక్ష్యాలైన సంతానోత్పత్తిని సాధిస్తూ, లైంగికంగా, మానసికంగా ఒకటవుతూ ప్రేమానురాగాలను కైవసం చేసుకుంటారు. క్లుప్తంగా వివాహవ్యవస్థ ఉద్దేశమిదే.



సమాచారం హోరు

యుక్తవయసు వారెక్కడి కెళ్లినా...ఏ వైపు చూసినా... ప్రేమ, పెళ్లి పదాలు కొన్ని వేల, లక్షల సార్లు వినిపిస్తుంటాయి. సినిమాకెళ్లినా, టి.వి చూసినా, పుస్తకం తెరిచినా, కథలు చదివినా ఇలా ఏ పని చేసినా, ప్రేమ, పెళ్లిళ్ల ప్రసక్తి లేకుండా ఉండదు. ఒక పుస్తకంలో ఎదోక చోట తుపాకీ ప్రస్తావనకొస్తే, దాన్ని చదివే లోపే ఏదో ఒకపేజిలో "ధాం" అని పేలుతుందని ఆంగ్లంలో ఒక సామెత. పుస్తకం రాయడం మొదలు పెట్టాక, స్త్రీ పురుష పాత్రలను సృష్టించాక, దానిలో ఏదో ఒక చోట "పెళ్లి" ప్రస్తావన రాక మానదు. తెరతీస్తే చాలు హీరో, హీరోయిన్లు ప్రేమించుకోవడం, పెళ్లి కోసం ఆరాటపడడం, కులం, మతం, డబ్బు, పేరువంటివి ప్రేమకు, ప్రేమికులకు శత్రువులుగా మారటం, కొట్లాటలు, ఘర్షణలు, వాగ్వివాదాలు, ఏడుపు సీన్లు ఇలా కొన్ని రీళ్లు గడిచాక కథ సుఖాంతమో, దుఃఖాంతమో కావడం.. ఇది సినిమాల్లో ముఖ్యాంశం. సామాజిక జీవనశైలి, కుటుంబ వ్యవస్థ ఇవన్నీ పెళ్లినే జీవనపరమావధిగా చూపిస్తున్నాయి. యుక్తవయసొచ్చిన పిల్లలు దీన్నే ఆదర్శంగా తీసుకుని, మూతి మీద మీసం సరిగ్గా రాకుండానే, "రేపు పెళ్లెలా చేసుకోవాలా?" అనే ఆలోచనల్లో తీయగా గడిపేయడం అలవర్చుకుంటున్నారు. ☆

టర్నింగ్ పాయింట్

స్వేచ్ఛాజ్వాలగా మారిన యువకుడు

వకుళాభరణం రామకృష్ణ



పరాయి పాలన నుండి దేశాన్ని విముక్తి చేసి, ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్రాలతో పాటు, ఆర్థిక సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని అందించాలన్న అకుంఠిత దీక్షతో, ప్రాణాలనర్పించి అమరజీవిగా నిల్చిపోయిన షహీద్ భగత్‌సింగ్ నేటికీ ప్రజల నాలుకల్లో సజీవంగా మిగిలిపోయాడు. ఉడుకునెత్తురుతో పురకలు వేస్తూ, మరో ప్రపంచాన్ని ఆవిష్కరించే మహాయజ్ఞంలో భాగస్వాములయ్యే యువతకు భగత్‌సింగ్ నేటికీ ప్రేరణ కల్గిస్తూనే వున్నాడు. ఇంతకూ ఈ భగత్సింగ్ ఎవరు ? ఆ మహావీరుడి జ్ఞాపకాలు ఇంకా మన మస్తిష్కంలో తడి ఆరకుండా ఎందుకు మిగిలివున్నాయో తెల్సుకుందాం. 23 ఏళ్ళ వయసులోనే చిరునవ్వుతో వురికంబమెక్కిన షహీద్ భగత్ సింగ్ జీవితాన్ని మలుపు తిప్పిన ఘటన(లు) యేమిటి ?

1907లో పంజాబ్‌లో సామాన్య రైతు కుటుంబంలో జన్మించాడు. తండ్రి కిషన్ సింగ్, పిన తండ్రులు అజిత్ సింగ్, స్వరణ్‌సింగ్‌లు బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య యోధులే. కారాగారాల పాలయినవారే. వారిలో ముఖ్యంగా భగత్‌సింగ్ చిన్నాయన అజిత్‌సింగ్ రైతు ఉద్యమ నాయకుడు. స్వదేశీ ఉద్యమకాలంలో, 1906-07 సంవత్సరాల్లో కాలనైజేషన్ చట్టానికి వ్యతిరేకంగా నిర్వహించిన పోరాటంలో ముఖ్య పాత్ర వహించాడు. మాజీ సైనికులకిచ్చిన భూములపై, పూర్తి హక్కులివ్వకుండా ఈ చట్టం నిషేధించింది. నీటి తీరువాను, భూమి శిస్తును ఇంకా పెంచి కరువు, కాటకాలతో సతమతమవుతున్న రైతాంగం జీవితాలను దుర్భరం చేసింది. వీటికి వ్యతిరేకంగా తలెత్తిన రైతాంగ ఉద్యమానికి, అజిత్ సింగ్ సమర్థవంతంగా నాయకత్వం వహించాడు. ఆంగ్ల ప్రభుత్వాన్ని గడగడ లాడించాడు. ప్రభుత్వం అజిత్‌సింగ్‌ను, పంజాబ్ సింహంగా పేరొందిన లాలాలజపతిరాయ్‌లను నిర్బంధించింది. వారిని దేశ బహిష్కరణకు గురి చేసి బర్మాలోని మాండలే జైలుకు పంపింది. తన పినతండ్రి అజిత్‌సింగ్ కార్యకలాపాలు, త్యాగనిరతి, నిర్భయత్వం, దేశం కోసం దిక్కూ మొక్కూ లేని రైతాంగం కోసం చేసిన పోరాటం, దేశ బహిష్కరణకు గురి కావడం, భగత్‌సింగ్‌ను ఉత్తేజపర్చాయి. కార్యోన్ముఖుణ్ణి చేశాయి. అజిత్‌సింగ్ ఆయనకు ఆదర్శ పూరిత వీరుడయ్యాడు. తన పిన తండ్రి చూపిన దారిలోనే, తన ప్రజల విముక్తి కోసం జీవితాన్ని అర్పించాలనుకొన్నాడు.

జలియన్‌వాలాబాగ్ వెళ్ళి పిడికిటితో మట్టి తీసుకొని, దేశం కోసం త్యాగదీక్ష బూనాడు. పెళ్ళి ప్రస్తావన వచ్చినప్పుడు, "పరాధీన దేశంలో పెళ్ళంటూ జరిగితే, మృత్యువే నా వధువు " అని ప్రకటించాడు. మార్క్సిస్టు సిద్ధాంతాలతో, రష్యా విప్లవ ఆశయాలతో ఉత్తేజితుడై, హిందూస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్‌ను, హిందూస్తాన్ సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్‌గా మార్చి దానికి కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. వ్యక్తిగత హింసా చర్యలను, టెర్రరిస్టు పోకడలను విడనాడి, విప్లవ సిద్ధి కోసం, వజ్రపునాదిని యేర్పర్చుకున్నాడు. ఆ సమయంలో, 1928 అక్టోబర్‌న లాహోర్‌కు సైమన్ కమిషన్ వచ్చింది. ఆ సందర్భంగా జరిగిన ప్రదర్శనకై జరిపిన లాఠీ ఛార్జీలో లాలాలజపతి రాయ్ దెబ్బలు తిని మరణించారు. భగత్‌సింగ్, అతడి అనుచరులతో పాటు, దేశం నివ్వెర పోయింది. ఆనాటి లాఠీ ఛార్జీకి ముఖ్య కారకుడు శాండర్స్. ప్రజల్ని అత్యంత క్రూరంగా హింసించి, అందరి చేతా అసహ్యింపబడుతున్న పోలీస్ సీనియర్ సూపరింటెండెంట్ స్కాట్. స్కాట్‌ని చంపాలనుకుని శాండర్స్‌ను చంపారు. అందులో ప్రధాన పాత్ర భగత్‌సింగ్‌దే. ఆ పిమ్మట కేంద్ర శాసన సభలో బటుకేశ్వర్‌దత్‌తో కలిసి 'పబ్లిక్ సేఫ్టీ బిల్లుకు వ్యతిరేకంగా, బాంబులు వేసి, కరపత్రాలు విసిరారు. డౌన్‌విత్ బ్రిటిష్ ఇంపీరియలిజం, ఇంక్విలాబ్ జిందాబాద్, అంటూ నినాదాలు చేసి, పారిపోడానికి అవకాశమున్నా, అరెస్టు చేసేదాకా నిర్భయంగా నిలబడ్డారు. ఆ తర్వాత నేరం విధించడం జరిగిపోయింది. "నేను స్వేచ్ఛా జ్వాలను" అన్న భగత్‌సింగ్ దయాభిక్ష అడగలేదు. దైవ నిర్ణయంపై భారం మోపలేదు. మతాన్ని వదిలి నాస్తికుడయ్యాడు. మతానికి, రాజకీయంగా ముడి పెట్టడం సరికాదని ఆనాడే భగత్‌సింగ్ చెప్పాడు. 1931 మార్చి 23 సాయంకాలం 7 గంటలకు ఆయన్ను ఉరితీశారు. భగత్ సింగ్ మరణానికి దేశం యావత్తు అట్టుడికి పోయింది. ప్రజలు అన్నం ముట్టలేదు. యువకులు విద్యాలయాలకు వెళ్లడం మానేశారు. యావత్ ప్రజానీకం నిత్య కార్యకలాపాలు పక్కన పెట్టారు. "భగత్ సింగ్ నేడు వ్యక్తి కాదు. సంకేతం. దేశాన్ని ఆవేశించిన విప్లవోత్సాహ చిహ్నం" అని ఆ మర్నాడే కరాచీలో సమావేశమైన కాంగ్రెస్ కార్యవర్గం పొగడక తప్పలేదు. 1905 నుండి "వందేమాతరం" స్వాతంత్ర్య సంగ్రామ మంత్రంగా మార్చుకొన్న జాతికి, భగత్ సింగ్ పదునైన కొత్త నినాదం అందించాడు. అదే 'ఇంక్విలాబ్ జిందాబాద్.

(సెప్టెంబర్ 27, భగత్ సింగ్ జయంతి)

బస్ పాస్ ఇవ్వరా ?

నాభార్య ఏ.పి.ఎస్.ఆర్.టి.సి గన్నవరం డిపోలో కండక్టరుగా పని చేస్తోంది. నేను మండల పరిషత్ పాఠశాలలో టీచరుగా పనిచేస్తున్నాను. నేను ఎల్.టి.సి ఉపయోగించు కోవట్లేదన్న విషయం ఎం.డి.ఓ. సర్టిఫికెట్ ద్వారా ఆర్.టి.సి. వారికి తెలియజేశాను. నా భార్యకు ఇచ్చే బస్సు పాస్‌లో నాపేరునూ చేర్చి నాకూ బస్సు పాసు ఇవ్వవలసినదిగా సర్టిఫికెట్ ఇచ్చారు. అయినా నాకు బస్సు పాసివ్వలేదు. సలహా ఇవ్వగలరు.

యం. భానుమూర్తి, గన్నవరం, కృష్ణాజిల్లా.

జి.ఎల్.నరసింహారావు, హైకోర్టు న్యాయవాది

బోరును సీజ్ చేస్తారు...

మా ఊర్లో మాకు మూడెకరాల పొలముంది. దానికిరువైపులా మా పెదనాన్న, చిననాన్న పొలాలున్నాయి. మా పెదనాన్న పొలంలో వ్యవసాయపు బావి, మా చిననాన్న పొలంలో బోరుబావి ఉన్నాయి. ఫలితంగా వారు ఏటా మూడు పంటలు సాగుచేస్తున్నారు. ప్రస్తుతం మేం బోరు బావిని త్రవ్వించాలనుకుంటున్నాము.

మా పొలంలోకి బోరు లారీని రానివ్వడం లేదు. కారణమడిగినా చెప్పట్లేదు. ఈ విషయాన్ని అధికారులూ పట్టించుకోవడం లేదు. గవర్నమెంటు బోరుబావులు, వాటర్‌ట్యాంకుల చుట్టూతా 300 ఫీట్స్ దూరంలో కొత్తగా బోరుబావి తవ్వించడానికి వీలుండదని మాకు తెలుసు. ఇది నిజమేనా? మా ఇరువురి బోరు బావులకు మధ్య ఉండవలసిన దూరాన్ని తెలియజేయగలరు. మండలకార్యాలయంలో డి.డి. ఎంతకు తీయాలో తెలుపగలరు.

జి. రాధమ్మ, వరంగల్

మీ విషయంలో మీ డిపార్ట్ మెంట్ ద్వారా ఎల్.టి.సి ఉపయోగించుకునే అవకాశమున్నా మీరు వినియోగించుకోలేదు. మీ భార్య బస్‌పాస్‌లో మీ పేరు చేర్చాలని కోరుతున్నారు. ఆర్టీసీ వారి నిబంధనల ప్రకారం మీరు ఎల్.టి.సి అవకాశం లేనివారైతేనే బస్సు పాసులో మీ పేరు చేర్చేవారు. మీకా అవకాశమున్నందున మీ పేరు చేర్చడం లేదు. వేరే డిపార్ట్‌మెంట్ వారి బాధ్యత (ఖర్చు) ఇంకో కార్పొరేషన్ భరించదు. మీ డిపార్ట్‌మెంట్‌లో ఎల్.టి.సి ఉపయోగించుకోవడమే మీకు మంచిది

విరివిగా బోరుబావులు తవ్వడాన్ని నివారించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (ఆ.ప్ర. వాటర్, లాండ్, అండ్ ట్రాస్ ఆక్ట్. 2002) ఎపిడబ్ల్యు ఎఎల్‌టి, ఆక్ట్ 2002)ని రూపొందించింది. ఎవరు బోరు తవ్వాలనుకున్నా ముందుగా మండలాధికారుల అనుమతి తీసుకోవాలి. లేకపోతే బోరును సీజ్ చేస్తారు. (అనుమతి లేకుండా డ్రిల్ చేస్తే బోరు బండిని సీజ్ చేస్తారు) మీరు మొదట మండలాధికారులను సంప్రదించండి. రెండు బోర్లకు మధ్య దూరం అక్కడ లభించే భూగర్భ జలాన్ని బట్టి అధికారులే నిర్ణయిస్తారు.



ఇల్లు కదలకుండా పట్టుకో

కన్నారావు చిత్తుగా తాగేసి ఇంటికొచ్చాడు. తాళం తీయడానికి ప్రయత్నిస్తున్నాడు. మత్తులో తూలుతుండడం వల్ల తాళం చెవిని నేరుగా తాళం రంధ్రంలోకి పెట్టలేకపోతున్నాడు. ఎన్నిసార్లు ప్రయత్నించినా అలాగే జరుగుతోంది.

అరగంట నుంచి ఈ తతంగాన్ని చూస్తున్న ఒకాయన దగ్గరికొచ్చి "నన్ను తీసి పెట్టమంటారా" అని అడిగాడు.

అందుకు కన్నారావు "అవసరం లేదు. నేనే తీసుకుంటా. కాకపోతే నువ్వే ఇల్లు కదలకుండా పట్టుకో" అన్నాడు తూలుతూనే

-పెండెం జగదీశ్వర్

పి.జ్యోతి

ఇంటికో భాష... మాటకో తీరు

"ఏయ్! పద్దుమా! గీ జాలర్‌ల నీల్లు బోతలెవ్వ సూద్దురా జర" అరుస్తోంది కాంతమ్మ.

ముందు గదిలో స్నేహితులతో మాట్లాడుతున్న పద్మ పరిగెత్తుకుంటూ వచ్చింది వంటగదిలోకి. "ఏంటత్తయ్యా! ఏమైంది? ఎందుకంత గట్టిగా పిలిచారు" అంది ఆశ్చర్యపోతూ.

"ఏందట్ల సూత్తున్నవ్. గీ తూముల నీల్లు బోతలెవ్వేంది. అంట్లెట్ల తోముడు. అర్రె... నీల్లు సాఫ్‌గా బోవాలెగానీ గిదేంది కథ. జాలార్ కాడ కూసుని పరాకత్‌గ తోముకుంట గిన్నెలు. గీ నిలబడి తోముడు నాతోని గాదు" మండిపడుతూ అంది కాంతమ్మ.

"అబ్బా! నెమ్మదిగా మాట్లాడండత్తయ్యా... సింకు రంధ్రాల్లో చెత్త ఇరుక్కునుంటుంది. అందుకే నీళ్లుపోవట్లేదు. నా స్నేహితులు బయటే ఉన్నారు. మీ మాటలు వింటే నవ్వుతారు. అయినా మీ మాటతీరు మార్చుకుంటే బాగుంటుందని ఎన్నిసార్లు చెప్పాను మీకు" అంది చిరాగ్గా పద్మ.

"గిది నా అయ్య, అవ్వ సిన్నప్పటినుంచి సెప్పిన బాస. గాల్లెవరికోసమో మార్చుకోమంటవా? అర్రె... గాల్లెవన్న కొండ మీదికెల్లి దిగొచ్చింర్ర! ఆల్లు మాట్లేడేదేవన్న గొప్ప బాసన మల్ల"

"అదే మరి! నేనెలా మాట్లాడుతున్నాను. మీరెలా మాట్లాడుతున్నారు. ఒక్కొక్క పదాన్ని విరిచినట్లే ఉంది మీరు మాట్లాడే తీరు"

"ఇంగ జాల్లే! నీ మాటేదో సానా మంచిగుందనుకుంటున్నావ్. ఒక్కొక్క అచ్చరాన్ని ఇంతపొడుగు సాగదీసుకుంట మాట్లాడుతున్నవ్. నువ్వ మాట్లాడేతోర్కు నేను పక్క ఊల్లకు పోయొస్త"

"పద్మా! ఎవరికి అలవాటైన భాష వారిది. దాని మీద వాదనలెందుకు. నీ స్నేహితులు నీ కోసం వెయిట్ చేస్తుంటారు వెళ్లు" అని సతీష్ అనడంతో వారి వాదన ముగిసింది.

ఎవరి యాస వారిది

రెండు విభిన్న ప్రాంతాలవారు ఒకే కుటుంబంలో ఉన్నట్లయితే ఇలాంటి సన్నివేశాలెదురయ్యే అవకాశాలెక్కువే.

ఎవరైనా చిన్నప్పటి నుంచి అలవాటైన భాషనే మాట్లాడతారు. ఒక్కొక్క ప్రాంతంవారి మాటతీరు, వారి పద ప్రయోగం విభిన్నంగా ఉంటాయి. ఎవరికలవాటైన మాటతీరు ఆ ప్రాంతం వారికి బాగానే ఉన్నట్లనిపిస్తుంది. ఈ విషయంపై ఒకరినొకరు ఎగతాళి చేసుకోవాల్సిన పనిలేదు. ఎవరూ తక్కువగా ఫీలవ్వాల్సిన అవసరమూ లేదు. ఎవరికలవాటైన బాషను వారు చక్కగా ఉచ్ఛరిస్తూ, స్పష్టంగా చెప్పాలి. చాలా రోజుల కిందట ఓ హెడ్ మాష్టారు బదిలీ మీద తెలంగాణా ప్రాంతాని కొచ్చాడు. అక్కడి వారుప యోగించే కొన్ని పదాలు, మాటలు ఆయనకు అర్థమయ్యేవి కావు. అందులో ఒక పదం "పరేషాన్". దీనికి అర్థం 'గాబరా పడడం' అని ఆ హెడ్ మాష్టారుకు చాలా రోజుల వరకూ తెలియదు. చివరకెలాగో తెలుసుకున్నారు. ఇంతలో మళ్లీ బదిలీ ఆర్డర్సొచ్చాయి. వెళ్లే ముందు వీడుకోలు సమావేశమేర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ "నేనిక్కడికొచ్చాక పరేషాన్ అన్న మాట నన్ను భలే 'పరేషాన్' చేసిందండీ బాబూ" అన్నారు. దాంతో అందరూ ఒక్కటే నవ్వులు. ఈ విషయమిక్కడ ఎందుకు చెప్పాల్సొచ్చిందంటే, కొన్ని ప్రాంతాల్లో ఉపయోగించే పదాలకు అర్థం తెలియకపోతే...ఎవరి పరిస్థితైనా ఇలాగే ఉంటుంది. కాబట్టి తెలియని పదాల అర్థాలను ఆ ప్రాంతం వారినడిగి తెలుసుకోవాలి.

ఏదేమైనా "దేశ భాషలందు తెలుగు లెస్స" అన్నాడు కృష్ణదేవరాయలు రచయిత. చాలామందికి ఈ రోజుల్లో స్పష్టమైన తెలుగు మాట్లాడ్డం రాదంటే ఆశ్చర్యంగా అనిపిస్తుంది కదూ. మాట్లాడేది తెలుగే అయినా దానిలో సగం వరకూ ఇంగ్లీషు పదాలే ఉంటాయి. ఆఖరికి రక్త సంబంధీకులను కూడా ఆంటీ, అంకుల్ అని పిలుస్తున్నారు. అలా కాకుండా అత్తయ్యా, మావయ్యా అని పిలిచి చూడండి.. ఆ పిలుపులో ఎంత మాధుర్యం, దగ్గరితనం దాగుంటుందో మీకే తెలుస్తుంది. అందుకే నేటి నుంచి పిల్లల చేత అమ్మ, నాన్న, అమ్మమ్మ, నాయనమ్మ, తాత, పిన్ని, బాబాయి, అన్న, తమ్ముడు అని తెలుగుతనం ఉట్టిపడేలా పిలిపించుకుందాం. అందులోని మాధుర్యాన్ని అనుభవిద్దాం. ☆

నేర్చుకుందాం...రా!

ఊలుతో కుందేలు బొమ్మ

అగస్త్యరాజు లక్ష్మీ సూర్యకళ
ఫోన్ : 040-55889954

ఈ వారం ఊలుతో కుందేలు బొమ్మను ఎలా చేయాలో నేర్చుకుందాం ! ఊలుతో కుందేలుని చేసి ఫ్రేమ్ కట్టించి వాల్ ప్లేటు లా పెడితే చాలా అందంగా ఉంటుంది. ఇలా చేసి మన స్నేహితులు, బంధువుల ఇళ్లలో పంక్షన్స్‌కి గిఫ్ట్‌గానూ ఇచ్చుకోవచ్చు. ఇలా మనమే తయారు చేసి గిఫ్ట్‌గా ఇస్తే ఆ ఆనందమే వేరు కదా ! ఇక దీనికి కావలసినవేమిటో చూద్దామా !

1. ఒక బండిల్ తెల్ల ఊలు
2. తెల్ల దారపు బంతి
3. వెల్‌వెట్ షీట్ లేదా బ్లాక్ క్లాత్ (కాటన్)
4. ఫెవికాల్
5. మెరుపు లేస్
6. బ్లాక్ స్టిక్కర్స్ రెండు
7. పెద్దది ఎరుపు రంగు స్టిక్కర్ ఒక్కటి
8. క్లాత్‌తో చేసిన రెండు పూలు, నాలుగు తలుకులు
9. సీజర్స్ (కత్తెర)

ఒక తయారు చేసే విధానం

ముందుగా ఊలుని మూడు వేళ్ళకి పదిహేను చుట్లు చుట్టి మధ్యలో తెల్లదారంతో ముడేయాలి. తర్వాత ఇటు, అటూ అన్నీ సమానంగా ఉండేటట్లు కట్ చేసుకోవాలి. ఆ తర్వాత ఊలుని నాలుగు పోగులుగా విడదీయాలి. ఇలా చేస్తే అది పువ్వులాగా వస్తుంది. ఇలా ఏడు పూలను తయారు



చేసుకోవాలి. తర్వాత ఇంకో నాలుగు పూలను ఇదే మాదిరిగా తయారు చేసిన వాటిని నల్లని వెల్ వెట్ షీట్ మీద ఫెవికాల్‌తో మొదట ఒకటి, తర్వాత రెండు, వాటి కింద మరో రెండు తర్వాత మళ్లీ వాటికి మధ్యలో ఒకటి, దానికి ప్రక్కన మరోటి అంటించాలి. తర్వాత డైమండ్ షేప్‌లో ఉన్న నాల్గింటిలో రెండు చెవులకు రెండు తోకకు అంటించాలి. ఇప్పుడు కుందేలు ఏర్పడింది. కదా ! కుందేలుకి కళ్లూ, నోరు పెట్టాలి కదా ! బ్లాక్ స్టిక్కర్స్‌ని రెండింటిని కళ్ళస్థానంలో అతికించాలి. నోరుకి మటుకు పెద్దది ఎరుపురంగు స్టిక్కర్‌ని అర్ధం చంద్రాకారంలో కల్ చేసి అంటించాలి. ఇక కుందేలు పూర్తిగా తయారై పోయింది కదా ! దానికి ప్రక్కన రెండు క్లాత్‌తో చేసిన పూలను, నాలుగు తలుకులను అతికిస్తే బాగుంటుంది. ఈ విధంగా చేసిన తర్వాత వెల్‌వెట్ షీట్ చుట్టూ మెరుపు లేసును అంటిస్తే అందంగా ఉంటుంది.

ఇదిగో ఇక్కడ ఉన్న కుందేలు బొమ్మలను చూడండి.

☆



సీరియల్

మూలం : అనుపమా నిరంజన

అనుసరణ : వి. నాగరత్న

గతవారం కథలో...
మహారాజు ఆశపడినట్లుగానే మాధవికి మొగపిల్లాడే పుట్టాడు. కాబోయే చక్రవర్తి అని మురిసిపోయిన రాజు తన కుమారుడికి వసుమంతుడని పేరు పెట్టాడు. తన బిడ్డను చూసుకుంటూ ఒకక్షణం మురిసిపోతూ మరుక్షణం గాలవుడొచ్చి తనను తనబిడ్డనుంచి విడదీస్తాడని భయపడుతూ నరకయాతన అనుభవిస్తూంటుంది.

(13వ భాగం)

మాధవి

ముందు చెప్పినట్లుగానే కార్తీక పౌర్ణమి రోజున గాలవుడు వచ్చాడు. కబురు తెలిసిన హర్యశ్వుడు గౌరవసూచకంగా ఎదురొచ్చి ఆహ్వానించాడు.

"వందనాలతోబాటు అభినందనలు కూడా మహారాజా, మీకు కొడుకు పుట్టాడని తెలిసింది" అన్నాడు గాలవుడు.

కొడుకు పేరెత్తగానే హర్యశ్వుడి ముఖం దేదీప్యమానంగా వెలిగిపోగా, "అవును, వాడి ముఖంలో ఇప్పుడే రాజఠీవీ ఉట్టిపడుతోంది, ఇక రాజయ్యాక ఎలా వుంటాడో?!" అన్నాడు సంబరంగా.

"మరి పులిబిడ్డ పులిలా కాక మేకలా వుంటుందా?!" ఎదురు ప్రశ్నించాడు గాలవుడు.

"రండి, బాబును చూద్దురుగాని" అంటూ గాలవుణ్ణి అంతఃపురానికి తీసికెళ్ళాడు హర్యశ్వుడు.

గిలక్కాయలతో కొడుకును ఆడిస్తోన్న మాధవి ముఖంలో దిగులు స్పష్టంగా కనిపిస్తోంది. నిద్రలేమికి సంకేతంగా ఆమె కళ్ళకింద నల్లటిచారలు వున్నాయి.

ఈమధ్య మాధవి గాలవుని తలచుకోని క్షణమంటూ లేదు. ఎప్పుడొచ్చి తనను బిడ్డనుండి విడదీస్తాడోనని హడలిపోతూ కాలం గడుపుతోంది. ఇప్పుడు అతన్ని చూడగానే ఉలిక్కిపడింది. కోపంగా, అసహ్యంగా చూసింది. అదేం గమనించనట్లు గాలవుడు చాలా మామూలుగా "ఏం మాధవీ, కులాసాయేనా? బాబుకు ఇప్పుడెన్నో నెల?!" అనడిగాడు.

మాధవికి హృదయం బద్దలైనట్లే వుంది. బదులిచ్చి చిరునవ్వులు చిందించే స్థితిలో ఆమె లేదు.

హర్యశ్వుడు కల్పించుకుని "రెండు నెలలు గాలవా" అంటూ మాధవి దగ్గర్నుంచి బాబుని అందుకుని గాలవుడి దగ్గరగా తెచ్చి చూపించాడు. మెడ నిలపడం కూడా రాని పసికూన ఎక్కడ జారిపడతాడోనని మాధవి బిక్కుబిక్కుమంటూ చూసింది.

"మీరన్నట్లుగానే దేదీప్యమానంగా వున్నాడు. దీర్ఘాయుష్మాన్ భవ. కీర్తిమాన్ భవ" అంటూ దీవించాడు గాలవుడు.

రాజు బిడ్డను తిరిగి చేతికిచ్చాక ఊపిరి పీల్చుకుంది మాధవి. తర్వాత మౌనం తాండవించింది.

'హర్యశ్వుడు మాధవిని తిరిగిస్తాడా లేదా' అని గాలవుడికి భయం. 'చెప్పిన ప్రకారం తూచా తప్పకుండా ఊడిపడాలా? మాధవితో మరికొంత సుఖం పొందాలనుకుంటే, అది కుదిరేలా లేదని' హర్యశ్వుడికి కాస్త బాధ. ఇక మాధవికి కొడుక్కి దూరమైపోతానని చెప్పనలవికానంత దుఃఖం.

కొద్ది నిమిషాలు భారంగా గడిచాక "మాధవీ, నిన్ను తీసికెళ్దామని వచ్చాను" అన్నాడు గాలవుడు.

"వద్దు... బాబుని వదిలి నేను రాలేను"

"రానంటే ఎలా? నీ తండ్రి నీ ద్వారా నా గురుదక్షిణ నెరవేర్చుకోమని కదా దానమిచ్చారు" అన్నాడు గాలవుడు.

"బాధగా వుంటే కొద్దిరోజులాగి వెళ్ళు మాధవీ... అసలే వెళ్ళనంటే ఎలా? తిరిగి

"నల్లరంగు చెవి ఉన్న తెల్లటి గుర్రాలు ఎనిమిది వందలు నాకు గురుదక్షిణగా కావాలి" అన్న గురువు గారి కోరికను ఆ శిష్యుడెలా తీర్చాడో ఈ సీరియల్‌లో చదువుతున్నారు.

పంపుతానని మాటిచ్చాను కదా, ఆడిన మాట తప్పకూడదు" అన్నాడు హర్యశ్వుడు.

"నేను మనిషిని కాదా, వస్తువునా?! ఒకరు దానమిచ్చారు, ఇంకొకరు పుచ్చుకుని మీకు అప్పగించారు. మీరేమో కొన్నాళ్ళు వాడుకుని తిరిగిస్తానన్నారు... అంతేనా?!" ఉక్రోషంగా అంటోంటే ఆమె కళ్ళెంట నీళ్ళు కారాయి.

"నువ్వు తప్పుగా అర్థంచేసుకున్నావు మాధవీ, ఇదంతా దైవనిర్ణయం. సృష్టిలో ప్రతిదీ ఎలా రాసిపెట్టుంటే అలా జరుగుతుంది. అది నువ్వు గ్రహించాలి"

"వేదాంతం వల్లించడం సులభమేలే. మనుషులైనవారికి ప్రేమ, మమకారం గురించి అర్థమౌతుంది. పాలు తాగే పసివాణ్ణి తల్లికి దూరంచేయడం కంటే కిరాతకం ఇంకోటి వుంటుందా?!"

"ఆవేశపడకు మాధవీ, బిడ్డకు ఏ కష్టమూ రాకుండా చూసే బాధ్యత నాది" అన్నాడు హర్యశ్వుడు.

మాధవి ఇంకేం మాట్లాడలేదు. చెవిటివాళ్ళముందు శంఖం ఊదినా ప్రయోజనం లేదనుకుంది. పావురం కన్నీరు పెట్టుకున్నంతమాత్రాన వేటగాడు జాలిపడి మనసు మార్చుకుంటాడా?! ఆమె ఏడ్చుకుంటూ లోనికి వెళ్ళిపోయింది. కనకాంబరి, ఇతరులు ఎంత ఓదార్చినా లాభం లేకపోయింది.

హర్యశ్వుడు ఎంతో ఔదార్యం చూపి మాధవి ప్రయాణాన్ని ఒక వారం వాయిదా వేశాడు. మాధవిని తిరిగివ్వనన్నా చేయగలిగిందేం లేదు కనుక గాలవుడు కిమ్మనలేదు.

మాధవిని ఎవరూ, ఏ రకంగానూ ఓదార్చలేకపోయారు. నిజానికి వాళ్ళక్కూడా గుండెను రంపంతో కోస్తున్న బాధ అనుభవానికొచ్చింది. వృద్ధదాసి కూడా కోపం తమాయించుకోలేకపోయింది. "మునులంటే దైవాంశ సంభూతులంటారు. తల్లీబిడ్డల్ని వేరుచేసే ఇతడేం ముని? అయినా రాజుగారికైనా బుద్ధుండక్కర్లా? బాలింతరాలు అడవుల్లో పడిపోతే చూస్తూ వూరుకుంటాడా? కనీసం నీమీద కాకున్నా కొడుకు ముఖం చూసైనా ఇదేం న్యాయమని ప్రశ్నించనక్కర్లా? బిడ్డకు తల్లిపాలెంత శ్రేష్టమో ఆయనకు తెలీదా?...'' అని కోపాన్ని వెళ్ళగక్కుతోంటే మాధవి మధ్యలోనే అందుకుని "పిచ్చమ్మా, కన్నప్రేమే దక్కకుండా చేస్తున్న వ్యక్తి, ఇక పాల గురించి ఆలోచిస్తారా? మహారాజు కదా, ఎంత ఖర్చయినా భరించి తల్లిపాలను మించిన పోషకాలు, ఔషధాలు రంగరించి పట్టిస్తారేమోలే" అంది. మరుక్షణం "అమ్మా, ఈ బాధను నేను తట్టుకోలేకపోతున్నాను. వీడిని విడిచి ఎలా వెళ్ళనమ్మా?!" అంటూ బావురుమంది.

''రాజుకు చెప్పేపాటి ధైర్యం లేదుగానీ బాలింతరాలు జాగ్రత్తగా వుండాలమ్మా. బొత్తిగా చల్లగాలి సోకకూడదు, అలాంటిది అడవిలోపడి నడిస్తే ఇంకేమైనా వుందా?" అంటూ తెగ తపించిపోయింది వృద్ధదాసి. కొద్దిసేపటి తర్వాత మార్చలేనిదానికి చింతించి లాభంలేదనుకుని అక్కణ్ణించి లేచివెళ్ళింది. తనకు తెలిసిన, రాజవైద్యుడు చెప్పినవాటిని అనుసరించి రకరకాల చూర్ణాలు తయారుచేసి పాలలో కలిపి ఇచ్చింది. ముందు జాగ్రత్త చర్యగా కొన్ని ఔషధాలు, కషాయాలు కూడా తాగించింది.

మాధవి కొడుకును క్షణం విడిచిపెట్టలేదు. రాత్రివేళల నిద్ర మానుకుని వాడినే చూస్తూ గడిపింది. ఏదో అద్భుతం జరిగి హర్యశ్వుడు గాలవుణ్ణి పంపేసి తనను అక్కడే వుండిపోమనాలని కలలు కంది. గాలవుడిని ఏ పామో కరిచి చనిపోయినా బాగుండని కూడా అనుకుంది. అంతలోనే తన ఆలోచనకు భయపడి లెంపలేసుకుంది. అలాంటివేం జరక్కుండా వారం ఇట్టే గడిచిపోయి, వెళ్ళాల్సిన తరుణం రానే వచ్చింది. వృద్ధదాసికి, కనకాంబరికీ కొడుకును ప్రేమగా చూసుకోమని పదేపదే చెప్పి కన్నీరు తుడుచుకుంటూ ఇటు తిరిగేసరికి మహారాణి కనిపించింది. మాధవి నమ్మశక్యం కానట్లు చూసింది. ఆవిడ భేషజాలన్నీ పక్కనపెట్టి వచ్చింది. మునుపటి దర్పం, డాంబికం మచ్చుకైనా లేవు. ఆరోజు 'ఇదేం శాశ్వతం కాదు, మురిసిపోకు' అని హేళనగా మాట్లాడిన మహారాణి నిజంగా ఆ సమయం వచ్చేసరికి చూసి సహించలేకపోయింది. తానూ ఒక తల్లే కనుక ఆ బాధేంటో ఆమెకి బాగానే అర్థమైంది. కళ్ళు వర్షిస్తుండగా మాటలు రాని ప్రతిమలా నిలబడిపోయింది.

మాధవికి కూడా దుఃఖం పెల్లుబకగా వెళ్ళి కావిలించుకుని "బాబుని నీ కొడుకే అనుకో అక్కా, దయచేసి వాడికి నేను లేని లోటు రాకుండా చూసుకో. మళ్ళీ మనం ఎప్పటికీ కలుసుకోం అక్కా" అంది.

"నువ్వు లేని లోటు తీర్చలేకపోయినా వాడిని కంటికి రెప్పలా చూసుకుంటాను మాధవీ" అంది రాణి ఆర్ద్రంగా.

"ఆ మాటన్నావు చాలక్కా. దేవుడికి నామీద దయలేకున్నా నీకైనా కలిగింది. ఇలాంటి

దుస్థితి మాత్రం ఎలాంటి హీనురాలికీ రాకూడదు. వుంటానక్కా" అని రాణివద్ద సెలవు తీసుకుని కనకాంబరి చేతిలో వున్న కొడుకువంక చివరిసారి చూసి కళ్ళు తుడుచుకుంటూ గాలవుడి దిక్కుగా అడుగులేసింది.

సమీపంలో హర్యశ్వుడు వున్నప్పటికీ తలెత్తి అటువైపు తిరగలేదు.

ఏమనుకున్నాడో కానీ అతడే కల్పించుకుని "మాధవీ, జాగ్రత్త" అన్నాడు.

లోయలోకి తోస్తూ జాగ్రత్త అని చెప్తే ఎంత హాస్యాస్పదంగా వుంటుందో అలాగే అన్పించింది మాధవికి.

"గాలవా, ప్రయాణం ఎక్కడికో చెప్తే పల్లకీ పంపిస్తాను" అన్నాడు హర్యశ్వుడు.

"కాశీ వెళ్ళాలని నిర్ణయించుకున్నాను రాజా"

"పల్లకీ అక్కర్లేదు. ఎలా వచ్చానో అలాగే వెళ్తాను. ఆభరణాలు, పట్టువస్త్రాలు కనకాంబరికి అప్పగించాను... ఒకసారి సరిచూసుకోండి" అంది మాధవి స్థిరంగా.

మాధవి తాను వచ్చేటప్పుడు కట్టుకున్న నారవస్త్రాలనే ఇప్పుడు కట్టుకుంది. ఆమె ఎంత నిరాడంబరంగా వున్నా సహజమైన అందంతో మెరిసిపోతోంది.

"అన్నట్లు మీరిస్తానన్న రెండొందల గుర్రాలు ఇక్కడే వుండనివ్వండి రాజా, తక్కినవి లభ్యమయ్యాక ఒకసారే తీసికెళ్తాను" అన్నాడు గాలవుడు.

గాలవుడు పెద్ద అంగలేసుకుంటూ నడుస్తోంటే మాధవి కళ్ళు తుడుచుకుంటూ అనుసరించింది.

హర్యశ్వుడు గంభీరంగా చూస్తున్నాడు కానీ లోలోపల బాధగానే వుంది. 'అన్ని గుర్రాలూ తనవద్దే వుంటే మాధవి తన సొంతమయ్యేది కదా' అనుకున్నాడు.

... ఇంకా ఉంది

గాలవుడు మాధవితో కాశీపురానికి ఎందుకు ప్రయాణం కట్టాడు?

విశ్వామిత్రుడికి చెల్లించాల్సిన గురుదక్షిణకు మిగిలిన ఆరొందలు గుర్రాలకోసమే కదా! అంటే ఇంకో రాజుకి మాధవిని ధారపోయడానికా?

కన్నబిడ్డను ఎడబాసిన ధుఃఖంలో ఉన్న మాధవి ఇందుకు ఎలా మథనపడింది?

వచ్చే సంచికలో...

క్యాంపస్ ఛాట్

కాలేజీ లైఫ్... కలర్‌ఫుల్

"ఆశ్చర్యం... మా వాళ్ళు వెనక బెంచీలో...'

అది 2004 సంవత్సరం.

ఎంసెట్ కౌన్సిలింగ్ పూర్తయింది. హమ్మయ్య! అని ఊపిరిపీల్చుకున్నాను. మొదటి రోజు కాలేజీలోకి అడుగుపెట్టగానే....స్వేచ్ఛగా, సంతోషంగా అనిపించింది. ఇంటర్మీడియట్‌లో పడిన శ్రమను, కష్టాన్ని ఒక్కసారిగా మర్చిపోయాను. మరుక్షణమే స్నేహితులందరూ గుర్తొచ్చారు. 'ఇంజనీరింగ్ కౌన్సిలింగ్‌లో ఎవరికి సీటొచ్చినా ఇదే కాలేజీలో జేరాలి' అని ఓ షరతు పెట్టుకున్నాం. కానీ ఎవరే కాలేజీలో చేరారో, ఎక్కడున్నారో ఏమీ తెలీదు. ఆ తరువాత ఒక్కసారిగా సీనియర్స్ చేసే ర్యాగింగ్ గుర్తొచ్చింది. నా ఆనందం కాస్తా హరించుకుపోయింది.

దాని గురించే ఆలోచిస్తూ నడుస్తున్నాను. ఇంతలో క్లాసుకు టైం అయిందన్న సూచనగా బెల్ కొట్టారు. ఆలోచనలనుంచి బయటపడి క్లాసు వైపుగా అడుగులేశాను. మొదటి బెంచీలో కూర్చున్నాను. వెనుకనుంచి ఎవరో పిలుస్తున్నట్ల నిపించింది. "ఎవరబ్బా..." అనుకుంటూ తిరిగి చూశాను. ఆశ్చర్యం...అక్కడ కూర్చున్న నలుగురు నా చిన్ననాటి స్నేహితులు. వాళ్లను చూడగానే చాలా ఆనందం కలిగింది. వారి కళ్లలోనూ సంతోషం కనిపించింది. ఆ తరువాత మమ్మల్ని సీనియర్స్ ర్యాగింగ్ చేస్తారన్న విషయమంతగా భయపెట్టలేదు.

జె. శ్రావణి, ఆడమ్స్
ఇంజనీరింగ్ కాలేజీ,
పాల్వంచ.

లెక్చరర్లు... మా స్నేహితులే

ఈ సంవత్సరమే సిఏ పూర్తిచేశాను. నేనూ, నా మిత్రబృందం కాలేజీ లైఫ్‌ను ఎంతో ఆనందంగా గడిపాం. చెప్పాలంటే అదో కలర్‌ఫుల్ లైఫ్... మళ్లీ ఇలాంటి లైఫ్ జీవితంలో రాదు. మేమంతా కలిసి కాలేజీ తరపున క్రికెట్ టీంగా ఏర్పడి, పోటీల్లో పాల్గొనేవాళ్లం. ఆ సమయంలో లెక్చరర్స్ మాతో క్లోజ్‌గా ఉండేవాళ్లు. అలా ఉంటేనే మేం ఎలాంటి సందేహాలనైనా నిర్మొహమాటంగా వారినడగ్గలం. కాబట్టి లెక్చరర్సందరూ స్టూడెంట్స్‌తో అలాగే ఉండాలి. ఇలా ఎంతో సరదాగా, సంతోషంగా నా కాలేజీ జీవితం ముగిసింది.

కాలేజీ స్నేహాలు ప్రతి ఒక్కరికీ తీపి జ్ఞాపకంగా మిగిలిపోవాలి.

జె.వి. సుమంత్ సి.ఎ
భద్రుకా కాలేజీ, కొత్తగూడెం

ఎంతో సరదా ఎస్సెమ్మెస్సులు

సాధారణంగా ఇంజనీరింగ్ కాలేజీ అనగానే సీనియర్లు, జూనియర్లు ర్యాగింగ్, సరదాకబుర్లు ఇలా ఎన్నో ఉంటాయి. ఒకసారి మేం క్లాసులో ఉన్నప్పుడు ఒకసెల్ ఫోనుకు మెసేజీ వచ్చింది. అదేమిటంటే....

1. "ద డాక్టర్ అండ్ నర్సెస్ ఆర్ వెయిటింగ్ ఫర్ ఎ మెంటల్ ఆపరేషన్,
బట్ ద ఆపరేషన్ హాజ్ నాట్ ఎట్ స్టార్టెడ్ బికాజ్...
ద మెంటల్ ఈజ్ వెరీ బిజీ ఇన్ రీడింగ్ దిస్ మెసేజ్"
(పిచ్చివాడికి ఆపరేషన్ చేయడానికి డాక్టరు, నర్సు ఎదురుచూస్తున్నారు
కానీ ఆపరేషన్ ఎంతకూ మొదలవ్వలేదు
ఎందుకంటే పిచ్చివాడు ఈ మెసేజీని చదువుతూ బిజీ ఉన్నాడు)
2. వెన్ ఐ వాజ్ బార్న్ ఏంజెల్ సెడ్, "ఓ! గాడ్ ఎనెదర్ ఏంజిల్!
వెన్ యు వాజ్ బార్న్ డెవిల్ సెడ్," ఓ! షట్ కాంపిటీషన్"
(నేను పుట్టినప్పుడు దేవతలు చేసిన కామెంట్ "ఇంకో దేవతా!"
నువ్వు పుట్టినప్పుడు రాక్షసుడు చేసిన కామెంట్ "ఓ! పోటీ పడుతున్నాడు")

వీటిని చూసి అందరం బాగా నవ్వుకున్నాం. ఇలాంటి కేమెడీ ఎస్మెస్‌లు ఛాటింగ్‌లతో... మేం ఎంతో సరదాగా కాలం గడిపినా చదువును నిర్లక్ష్యం చేయలేదు.

డి. శ్రీవాణి, కవిత ఇంజనీరింగ్ కాలేజీ, కారేపల్లి, ఖమ్మం

చందు

అశక్తుడినేమీ కాదు... నటిస్తూనే ఉంటాను

నటనలోనే లీనమై యాక్సిడెంట్‌కు గురై చక్రాల కుర్చీకే అంకితమైనా నిరాశను తన దరికే రానివ్వని ధృఢచిత్తుడు నూతన్‌ప్రసాద్. భావాలుకూడా పదుగురి మంచికోరేవే అందుకే ఇతను ఎందరికో మిత్రుడు.

జయంతి, నేనూ 1980ల్లో 'మినిష్టర్ మహాలక్ష్మి'లో భార్యాభర్తలుగా నటించాం. అందులో నేనొక పంచాయితీ బోర్డ్ ప్రెసిడెంట్‌ని. జయంతిగారిది మినిష్టర్ అయ్యే పాత్ర. నేనూ, జయంతిగారు దెబ్బలాడుకుని, ఆమెను కొట్టబోయే సీన్. ఇది పొద్దున్నే చేశాం. మధ్యాహ్నం జయంతిగారు బుక్ తెచ్చి ఆటోగ్రాఫ్ ఇమ్మన్నారు. వయసులో పెద్దవాడ్ని కాదు... సీనియర్ నటుడ్ని కాదు... మహా నటుడ్ని కాదు... మీరు నా ఆటోగ్రాఫ్ తీసుకోవడమేమిటండీ...నన్ను వదిలేయండీ అన్నాను. ఆవిడ 'మీకోసమని మనిషిని పంపించి ఈ ఆటోగ్రాఫ్ బుక్ తెప్పించా. మార్నింగ్ తీసిన షాట్స్‌లో ఎంత గొప్పగా చేశారో మీకు తెలియదు' అంటూ చివరికి ఆటోగ్రాఫ్ తీసుకునే దాకా ఊరుకోలేదు. సహ ఆర్టిస్టు నటనను మెచ్చుకోవడానికి ఎంతో సహృదయం ఉండాలి. అప్పుడే ఎదుగుతున్న ఆర్టిస్టుకి ఇటువంటి అభినందనలు నిచ్చెనలా ఉపయోగపడతాయి.

తెల్లారితే దీపావళి... చిల్లిగవ్వ లేదు

సినిమాల్లోకి రాకముందు హైదరాబాద్ పిడబ్ల్యూడిలో ఉద్యోగిగా కొంతకాలం చేశాను. ఆ తర్వాత హిందూస్థాన్ ఎయిరోనాటికల్స్‌లో చేరాను. అక్కడ మా గురువుగారు భానుప్రకాష్‌గారితో పరిచయమేర్పడింది. ఇద్దరం కలిసి రాష్ట్రమంతా బ్రహ్మాండంగా నాటకాలు వేశాం. బెస్ట్ యాక్టర్, బెస్ట్ కమెడియన్, బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్, బెస్ట్ విలన్... ఇలా రంగ స్థలం మీద ఎన్ని బహుమతులున్నాయో అన్నీ తీసుకున్నాం. రవీంద్రభారతిలో నాటకం వేస్తుంటే మా గురువుగారు రేడియో స్టేషనుకు ధరఖాస్తు చేయాలన్నారు. అప్పట్లో రేడియోలో నాటకాలు వేయడమంటే చంద్రమండలం వెళ్ళొచ్చినంత గొప్ప. ఆ... మనల్ని ఎవరు తీసుకుంటారు... రికమండేషన్ మనకేం ఏడ్చిందన్నాను... రేడియో స్టేషన్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ నీ నాటకాన్ని చూసి వాయిస్ నచ్చి ఆయనే స్వయంగా ధరఖాస్తు చేసుకొమ్మని అన్నారు. ఇంటర్వ్యూకి వెళ్ళిన 60 మందిలో నేను ఫస్ట్ వచ్చాను. ఆ తర్వాత రేడియోలో చాలా నాటకాలు ఆడుతూ వచ్చాను. తెల్లారితే దీపావళి పండగ. చేతిలో చిల్లిగవ్వలేదు. ఇంతలో ఓ రేడియో నాటకంలో అవకాశం వస్తే చేశాను. 150 రూపాయిలకు చెక్కు ఇచ్చారు. ఇది చూపించి ఎవరి దగ్గరైనా అప్పు తీసుకోవచ్చనుకున్నా. నాటకం రికార్డింగ్ అయిన వెంటనే రిక్షా ఎక్కి కూర్చొన్నాను. చెక్కుని డైరీలో పెట్టి, కాళ్ళ దగ్గర పెట్టాను. కొంత దూరం వెళ్ళిన తర్వాత చూస్తే డైరీ లేదు. చెక్కూ లేదు. రిక్షా గుంటల్లో పడినపుడు డైరీ పైకెగిరి కింద పడిపోయినట్లుంది. నేను గమనించలేదు. తెల్లారితే పండగ. ఆ సంఘటన గుర్తుకొచ్చినప్పుడల్లా బాధేస్తుంది. చెక్కు పోతే బ్యాంకుకెళ్ళి ఫిర్యాదు చేస్తే ఆ డబ్బు ఎక్కడికీ పోదనే విషయమూ ఆరోజుల్లో నాకు తెలియదు.

నా జబ్బుకు మందేలేదట!

నేనెప్పుడూ ఏ షూటింగ్‌కీ లేటుగా వెళ్ళడం జరగలేదు... జరగదు... జరగబోదు కూడా. షూటింగ్ నిమిత్తం ఒక స్టూడియో నుండి మరో స్టూడియోకు వెళ్ళాలి. ఎక్కడ ఆలస్యమైపోతుందో అని కారులోనే మేకప్ వేసుకునే వాడిని. ఎంత బిజీగా ఉన్నా క్రమశిక్షణగా ఉండేవాడిని. సినిమా షూటింగ్ ప్రారంభం అంటే కొబ్బరికాయ కొట్టి దండం పెడతారు. కానీ నేను సీన్‌కి దండం పెట్టేవాడిని. మన వృత్తే దేవుడు. రోజుకి 20 గంటల చొప్పున రోజుకి నాలుగు షిఫ్ట్‌ల్లో నటించేవాడిని. ఉదయం7గంటలనుంచి 9, 9గం॥ నుంచి 1, మధ్యాహ్నం 2 నుంచి 6, సాయంత్రం 6 నుంచి రాత్రి 2 వరకు అన్నమాట. ఇంత బిజీగా ఉండే నేను 'బామ్మ మాట బంగారు బాట' చిత్రంలో నటిస్తుండగా టక్‌మని ఒక్క సెకన్లో యాక్సిడెంట్ అయింది. నడుం విరిగింది. ఒక రోజు, ఒక నెల, ఒక సంవత్సరం కాదు... పదహారు సంవత్సరాలుగా వీల్ ఛైర్‌కి పరిమితమయ్యాను. రాష్ట్రపతి అబ్దుల్ కలాంగారిని ట్రీట్ చేసిన ఆర్థోపెడిక్ బి.యన్. ప్రసాద్ గారిని కలిస్తే 'ఇంత వరకూ ఈ వ్యాధికి మందే కనుక్కోలేదండీ' అన్నారు. ఎంత పెద్ద పాపం చేశానా!

ఇటువంటిది నాకు జరిగిందని అనుకుంటూ ఉంటా. అయినా కూడా నిరాశా నిస్పృహలను దగ్గరికి చేరనీయను. పెద్దల ఆశీస్సులతో, అందరి శుభాకాంక్షలతో ధైర్యంగా ముంధుకు సాగిపోతున్నాను.

మహానటి సావిత్రి అంటే భలేఇష్టం

ఆనాటి కథానాయికల్లో సావిత్రిగారు నిజంగా మహానటి. మీనాకుమారి, నర్గీస్, వైజయంతీమాలలను కలిపితే ఒక సావిత్రి. అందం, అభినయం, నృత్యం దేనిలోనైనా ఆమే టాప్. యన్.టి.ఆర్, ఎ.ఎన్.ఆర్, శివాజీ గణేష్, ఎం.జి.ఆర్, కన్నడ రాజ్‌కుమార్‌లు... పంచ పాండవులుగా కలసి నటిస్తే ద్రౌపతిగా వీళ్ళందరిని బ్యాలెన్స్ చేయాలంటే అది ఒక్క సావిత్రి వల్లే అవుతుంది.

అందరూ బాగుండాలనుకోవాలి గానీ...

యాక్సిడెంట్ అయిన దగ్గర నుంచీ సంపాదించిన సంపాదనలో నేను తిని వేరొకరికి పెట్టే శక్తి కల్గివున్నాను. దేవుడో... దెయ్యమో... ఏదో ఒక శక్తి ఉందని అందరి నమ్మకం.. నేను ఆ శక్తిని కోరుకునేది ఏమిటంటే నాకు కొత్తదనం ఏమీ ఇవ్వకపోయినా ఫర్వాలేదు. ఇలా నన్నుంచితే చాలు... ఇంతకన్నా నష్టం రాకుండా ఉంటే చాలు... జీవితం ఇలా జరిగిపోతే చాలనుకుంటాను. నేను నడవలేని వాణ్ని. కారు కొనుక్కొని బజారు కెళితే నాతో పాటు నటించిన వాళ్ళు కానివ్వండీ, బంధుమిత్రులు కానివ్వండీ... కొంతమంది కారు వంక చూసి 'అబ్బా ఈయన గారు కారుకొన్నాడూ... అని అసూయపడే దృష్టితో చూస్తారు. ఇది నన్ను అన్నింటి కన్నా బాధపెట్టే విషయం. పోనీలే...పాపం... నడవలేని మనిషి... చిన్న కారైనా కొనుక్కున్నాడన్న దృష్టితో చూడరు. 'ఛాయ' అనే సినిమాలో రిక్షావాడి పాత్రలో నేనొక డైలాగ్ చెప్పాను. వీళ్ళను చూస్తే ఆ డైలాగ్ గుర్తుకొస్తుంది. 'ఐ నెవర్ ఫీల్ సారి ఫర్ ద పావర్టీ ఆఫ్ ద కంట్రి. బట్ ఐ ఫీల్ పిటీ ఫర్ ద డీగ్రేడేషన్ ఆఫ్ హ్యూమానిటి...' ఈ డైలాగ్ అర్థమై కొందరు, అర్థం కాకపోయినా ఏదో బాగుందని మరికొందరు చప్పట్లు కొట్టారు. నా అసిస్టెంట్ ఉన్నాడు. వాడొక పట్టు చొక్కా కుట్టించుకుంటే ఆనందపడాలి. నా దగ్గర పనిచేసేవాడు మంచి చొక్కా కుట్టించుకున్నాడని ఆనందపడాలి. వీడేంటి...! పట్టుచొక్కా కుట్టించుకున్నాడేంటని అసూయ పెంచుకుంటే అంతకన్నా హేయమైన, హీనమైన విషయం మరొకటి ఉండదు. 'ఇదొక నూతన్‌ప్రసాద్ విషయంలోనే కాదు. ఇది యూనివర్సల్. నాకు లేకపోయినా ఫర్వాలేదు. పక్కాడికి లేకుండా చేయి స్వామి...' అని దేవుడ్ని కోరుకున్న చందంలా తయారైంది. ఈ విషయం నన్ను తీవ్రంగా బాధ పెడుతోంది. ఐదు సంవత్సరాల కుర్రాడు బాగా చేస్తే అతని పాదాలకు వెళ్ళి దండం పెడతానికి సిద్ధంగా ఉన్నాను. ఇప్పటికీ ఇంటికొచ్చి అద్దం ముందు 20 సార్లు రిహార్సల్స్ చేస్తాను. 60 ఏళ్ళు దాటిపోయి పెద్ద మనుషులుగా చెలామణయ్యేవాళ్ళు... పెద్ద మనసు ఉండాల్సిన వాళ్ళు... కూడా ఇలా ప్రవర్తిస్తున్నారు. వాళ్ళ మనసు పెద్దది కాకుండా ఇరుకై పోతోంది. 'సర్వేజనా సుఖినో భవన్తు' అనుకోవాలి కానీ నేనొక్కడినే తినాలి. నేనొక్కడినే బాగుపడాలి అనుకోవడం సరికాదు.

వచ్చేవారం అలనాటి సినిమా 'లవకుశ' గురించి

'సి'తో మొదలయ్యేవేవి?



ఇంగ్లీష్ అక్షరం 'సి'తో మొదలయ్యే పది పదాలు ఉన్నాయి. అవేమిటో చెప్పండి చూద్దాం

పూలను చేరేదెలా!



చిన్నారి చిత్రకారులు

ఎస్.సాయి తేజ, 6వ తరగతి,
విశ్వ భారతి విద్యాలయం,
నిజామాబాద్.



ఎం.మహేష్, 7వ తరగతి,
ప్రగతి విద్యాలయం,
గుమ్మడం,
మహబూబ్‌నగర్.

మీరూ బొమ్మలు వేస్తారా!

నేస్తాలూ! ఈ మిత్రులు వేసిన బొమ్మలు చూశారుగా. ఎంత బావున్నాయో కదూ. మీరు కూడా చక్కటి బొమ్మలు వంపితే ప్రచురిస్తాం. మా చిరునామా: **చిన్నారి చిత్రకారులు**, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్.



వీరి వీరి గుమ్మడిపండు వీరి పేరేమి?

హాలో! ఈ వారం వీరి వీరి గుమ్మడి పండులో వచ్చిన చిహ్నం ఏంటో తెలుసా! అయితే వెంటనే కార్డు మీద రాసేసి పోస్ట్ చెయ్యండే. మా చిరునామా: వీరి వీరి గుమ్మడి పండు, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్.

18.9.05 కు సరైన సమాధానం రాసినవారు

యు.యు. బాబు నరేంద్రప్రసాద్, 8వ తరగతి, టి.కె.స్పజన కుమారి, యం. ప్రసాద్, 10వ తరగతి, యం.రమేష్, 10వ తరగతి, యస్.కవింద్ర రెడ్డి, 10వ తరగతి, టి.యం.డి.నాసిర్, 10వ తరగతి, యం.బాలాజీ, 10వ తరగతి, జి.సునంద పవన్, 10వ తరగతి, కె.మజార్ హుస్సేన్, 10వ తరగతి, యం.అప్రేష్, 10వ తరగతి, బి.శ్రీనివాసులు, 10వ తరగతి, బి.నరసింహులు, 10వ తరగతి, యం.అనుదీప్, 10వ తరగతి, కె.విజయ్ కుమార్, 10వ తరగతి, యు.ఎస్.అనిల్, 10వ తరగతి, యు.భీమలింగ, 10వ తరగతి, యు.యం.అనిల్, 10వ తరగతి, కె.మాలిక్ భాష, 10వ తరగతి, యు.రాజశేఖర్, 10వ తరగతి, ఆర్.రంజాన్, 10వ తరగతి, జి.విజయ్ ప్రకాశ్, 10వ తరగతి, యం.తిమ్మప్ప, 10వ తరగతి, యు.ఈరన్న, 10వ తరగతి, జి.నాగేష్, 10వ తరగతి, యు.యం.డి. నాసిర్, 10వ తరగతి, యం.షబ్బీర్ హుస్సేన్, 10వ తరగతి, బి.రవితేజ యాదవ్, 10వ తరగతి, శ్రీ వేణు విద్యాలయం, ఎమ్మిగనూరు. డి.భాస్కర్ నాయక్, డి. హరి వీర నాయక్, 9వ తరగతి, జనగామ. ఇ.రవికుమార్, 8వ తరగతి, బొంతగట్టు నాగారం. తాళ్లపల్లి సురేందర్ గౌడ్, శ్రీ వాణి విద్యాలయం, జనగామ. దుస్సా అక్షయ్‌కుమార్, 5వ తరగతి, జనగామ. ఎ.నాగమణి, 8వ తరగతి, దేవుపల్లి. కె.శ్రీతన్మయ, 3వ తరగతి, గుంటూరు. వి.సుమంత్, 6వ తరగతి, నెహ్రూ హై స్కూల్, అద్దంకి. ఎ.సాహిత్య లోహిత, 4వ తరగతి, పాలకొల్లు. కె.ఉత్తమ్ కృష్ణ, 6వ తరగతి, జడ్‌పిఎస్ఎస్, బీరోలు.

25.9.05 సమాధానం:
న్యాయదేవత

ఎవరబ్బా!



హేయ్! పైన ఒక బుజ్జి పుస్తకం వుందికదూ. దాన్ని ఎవరో చదువుతున్నారుకదూ. కానీ అదంతా యాక్షనే. కావాలంటే చూడండి. అది పుస్తకానికి చిన్న రంధ్రం చేసేసింది. ఇంతకీ అదెవరో చెప్పుకోండి చూద్దాం. దాని పేరు పైన వున్న అక్షరాల్లోనే వుంది. జవాబు తెలిస్తే ఓకే. లేకుంటే పై వారం దాకా ఆ...గా...ల్సిం....దే!

ఆ ఆరు తేడాలేవో...



పైన రెండు బొమ్మలున్నాయికదా. వాటిలో కనీసం ఆరు తేడాలు కనిపెట్టండి చూద్దాం.

ఎన్ని వున్నాయి?



అట్టమీది కథ



డా॥ ఎం.వి. లక్ష్మీదేవి,
పి. ఎ. దేవి

మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ గుజరాత్, పోర్‌బందర్‌లో 1869 అక్టోబర్ 2న పుట్టినప్పుడు మనలాంటి అతి సాధారణ బాలుడు. గాంధీ నిర్వహించిన పాత్ర, ఈ దేశానికి చేసిన సేవ, చరిత్రకెక్కిన తీరుకి జాతిపిత అయ్యారు. మహాత్మా గాంధీ అయ్యారు. క్విట్ ఇండియా, వందేమాతరం, సంపూర్ణస్వరాజ్యం అనే మూడు ముఖ్య దశలలో తెల్లదొరతనాన్ని అహింసాయుతంగానే ఎదురించడానికి అశేషభారత ప్రజానీకానికి తిరుగులేని నాయకుడయ్యారు. దేశస్వాతంత్ర్యంతో పాటుగా మహిళాభ్యుదయానికి, మహిళాసాధికారతకు గాంధీ ఆనాడు చేసిన కృషిని నేటి దుస్థితిలోంచి ఒకసారి చూద్దాం. ఆనాటి ఆయన ఆలోచనల సారాన్ని మళ్లీ మరోసారి అవలోకిద్దాం.

గాంధీ పుట్టిన దేశమా...!?

గాంధీజీ దేశనాయకుడిగా ఎదిగే నాటికి మన దేశ మహిళ సగటు ఆయుర్దాయం కేవలం ఇరవైఏడేళ్లేనంటే నమ్మబుద్ధికానంత కఠినవాస్తవం. గర్భస్థ మహిళల, శిశు మరణాలు అపరిమితంగా ఉండేవి. బాల్యవివాహాలు, బాల వితంతువుల సంఖ్య కూడా ప్రమాదకర స్థాయిలో ఆనాడు ఉండేది. కేవలం నూటికి ఇద్దరు మహిళలు మాత్రమే అక్షరాస్యులు. ఎటువంటి గుర్తింపులేని ఆనాటి ఈ మహిళాలోకం ఉత్తరభారతాన్నయితే మతంతో ప్రమేయం లేకుండా అందరూ పరదామాటున, మొగతోడు చాటున, తెరలు కట్టిన టాంగాలలో మాత్రమే ఇంటినుండి బయటకు కదిలేది. అటువంటి స్థితిలో మగ్గుతున్న మహిళలను మహాత్మాగాంధీ లక్షలాదిమంది గృహిణులను, వితంతువులను, విద్యార్థినులను జాతీయోద్యమంలో పాల్గొనేలా చేశారు. పరిపూర్ణమైన ప్రగతి అంటే తాను చెప్పే "సర్వోదయం" అని ఆయన అనేకసార్లు పేర్కొన్నారు. ఓర్పు-సహనంలో, త్యాగశీలతలో భారతీయ స్త్రీ, పురుషులకంటే ఏంతో ఉన్నతులని గాంధీజీ తన రచనల్లో అనేకచోట్ల, "యంగ్ ఇండియా", "హరిజన్" తదితర పుస్తకాల్లో రాశారు. "మేథోపరంగా, మనఃపరంగా, ఆధ్యాత్మికపరంగా మహిళలు పురుషులతో సరిసమాన స్థాయి కలవారే. వారు అన్ని రంగాల్లో పాల్గొనితీరాలి" అని అంటారు. తన జీవితచరిత్ర "ది స్టోరీస్ ఆఫ్ మై ఎక్స్‌పెరిమెంట్స్ విత్ ట్రూత్"లో అయితే భారతీయ సమాజాన్ని పురుషాధిక్యతా సమాజంగా వర్ణించారు. "స్త్రీని వంటింటికే పరిమితం చేయకూడదు" అని, "ఈ వంటింటి బానిసత్వం నుంచి మహిళ విముక్తమయినప్పుడు మాత్రమే ఆమెలోని నిజమైన స్ఫూర్తి బహిర్గతం కాగలదు" అని అంటారు. కానీ గాంధీగారే, "ఇంటికి మించిన పాఠశాల, కుటుంబయజమానులకు మించిన టీచర్లు లేరు" అనడం, "మనుధర్మశాస్త్ర సూత్రాలు అనుసరణీయం, సమర్థనీయం" అనడం ఆయనలోని గమనించదగ్గ వైరుధ్యం.

యుక్తవయస్సులోని వితంతువుల పట్ల, బాలవితంతువుల పట్ల గాంధీ ఆవేదన చెందారు. తాను పదమూడోఏటనే కస్తూర్బాను పెళ్లాడాల్సివచ్చిన విషయం ఆత్మవిమర్శ చేసుకుంటూనే చిన్నవయస్సులో వివాహాలు చేయరాదని అన్నారు. ఆయన ఇచ్చిన పిలుపుతో బాలవితంతువులను, యుక్తవయస్సు వితంతువులను కాంగ్రెస్ వాలంటీర్లు పెళ్లాడారు. దేవదాసీ వ్యవస్థపేరిట, అంటరానితనం పేరిట సాగిన వ్యభిచారాన్ని నిరసించారు.

గాంధీజీ కుటుంబ జీవితాన్ని గమనిస్తే ఆయన స్త్రీల శారీరక, మానసిక బాధలను అవగాహన చేసుకోవడానికి చేసిన ప్రయత్నాలెన్నో కనిపిస్తాయి. కస్తూరిబా ప్రసవవేదన పడుతున్నప్పుడు మంత్రసాని రాకపోతే గాంధీజీనే మంత్రసానిగా వ్యవహరించి పురుడుపోశారు. పిల్లలకు తిండితిప్పలు చూడ్డంలోనూ, వారికి స్నానాలు, బట్టలు వేయడంలాంటి పనులెన్నో ఆయనే చేసేవారు. కస్తూర్బా చనిపోయినప్పుడు, ఆమెతో 62 సంవత్సరాల వైవాహిక జీవితం గడిపిన గాంధీజీ, 'ఆమెలేని జీవితం అర్థరహితం' అని వాపోయారు.

కాలంలో వీరిపై ఏ దాడి జరిగినా రక్షించడం మాట అటుంచి, ఆ తరువాతనయినా ఆ దాడిని నమోదు చేసిన దాఖలాలు లేని అర్ధరాత్రి ఒంటరులు. కాంట్రాక్టరు, సూపర్‌వైజర్ల చీకటికోర్కెలకు తేలిగ్గా దొరికే బలిపశువులు. రెండోవిధమైన మహిళలు ఎక్స్‌పోర్ట్ జోనుల్లో గొడ్డుచాకిరి చేసే మహిళా కార్మికులు. మరుగుదొడ్డి వసుపాయంకూడా లేకుండా షిఫ్టుల్లో శ్రమించి డ్యూటీకు వెళ్తూ, వస్తూ వేధింపులకూ అత్యాచారాలకు గురవుతున్న అర్ధరాత్రి మహిళలు.

పై రెండు రకాల ఉదాహరణల్లో గాంధీజీ

నిజమే... మహిళలు అర్ధరాత్రి రోడ్డమీదకొచ్చారు!

అర్ధరాత్రి ఆడది స్వేచ్ఛగా, ఏ భయంలేకుండా తిరగ్గలిగిన్నాడే మనకు నిజంగా స్వాతంత్ర్యం- ఈ మాట స్త్రీల హక్కుల గురించి మాట్లాడేవాళ్లే కాదు, దేశం గురించి మథనపడే ప్రతి ఒక్కరి నోట ఒక నానుడిగా మారింది. ఈనాడు దేశంలోని ప్రతీ పట్టణంలో, నగరంలో...ముఖ్యంగా ప్రపంచీకరణను కౌగలించుకున్న భాగ్యనగరం వంటి నగరాల్లో అర్ధరాత్రివేళల్లో వందలాదిమంది స్త్రీలు రోడ్లపై కన్పిస్తున్నారు. అర్ధరాత్రి సంచరించే ఈ మహిళలు రెండు రకాలు. ఒకరు ప్రైవేటుపరమైన పారిశుధ్య వ్యవస్థలో కాంట్రాక్టు క్యాజువల్ కార్మికులు. పగలు పనిచేయడం కుదరదు కాబట్టి రాత్రి పది తర్వాత ప్రారంభించి షిఫ్టులవారీగా తెల్లవారు ఝాముదాకా పనిచేసే అర్ధరాత్రి మహిళామణులు. అతి తక్కువ వేతనంతో ఏమాత్రం రక్షణలేని స్థితిలో పనిచేసే అర్ధరాత్రి మహిళా ధైర్యశీలురు. ఏ నిచే స్సే

భూమి, వనరులు, ఆస్తిపై హక్కులు, ఉపాధి, ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం హింసకు పునాది ఏర్పరుస్తాయి. ఆచారాలు, కట్టుబాట్లు, సాంప్రదాయాలు కులమత దురాభిమానాలు, పురుషాధిక్యత హింసకు ఆమోదం కల్పిస్తాయి. హద్దుల్లేని లాభాలు, వ్యాపారీకరణ, వినిమయ తత్వం, ఆర్థిక దోపిడీ, హింసను కొనసాగిస్తాయి. వ్యభిచారం, అత్యాచారం, లైంగిక దాడులు, అణచివేత హింసను ప్రకటిస్తాయి.

ఐద్వా తీర్మానం నుండి

ఒక స్త్రీ తాను పనిచేసే స్థలంలో జీతం రూపంలో గానీ గౌరవవృత్తి పొందుతున్నా లేదా స్వచ్ఛందంగా పనిచేస్తున్నా పైనపేర్కొన్న ఏ చర్యకు గురైనా అది అబాధితురాలి మానసిక శారీరక ఆరోగ్యంపై చాలా తీవ్రస్థాయిలో ప్రభావం చూపుతుంది. యజమాని కోర్కెను నిరాకరించినందుకు పనిలోకి తీసుకోకపోవడం, ప్రతికూల వాతావరణం, వేధింపు చర్యలు జరిగినా అలా అనిపించినా అది లైంగిక వివక్ష కిందకే వస్తుంది.

సుప్రీం కోర్టు తీర్పు

కుటుంబాలలో పుత్రసంతానం గొప్పదన్న భావన ప్రచారంలో ఉండటం, ఆడపిల్లల అభిప్రాయం కనుక్కోకుండా వారికి పెళ్లిచేయడం, బాల్యవివాహాలు, దేవదాసీ వ్యవస్థలాంటి వాటినెన్నింటినో మనసావాచా నిరసించారు. అవి తొలగిపోవడానికి కృషిచేశారు.

1947 ఆగస్టు 15 తరువాత ఏర్పడ్డ స్వపరిపాలనలో రాజ్యాంగంలో పొందుపరిచిన "హిందూ కోడ్(1950)" ప్రకారం మహిళా సాధికారత ప్రకటించారు. కానీ ఇది ఈనాటికీ ఏ స్థితిలో ఉందో చెప్పక్కర్లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు పట్టిన గతి, గాంధీ పదేపదే ప్రవచించిన స్త్రీ-పురుష సమానత్వం స్థితి చెప్పకనే చెబుతోంది. అంతకు మించి గాంధీజీ దేశ స్వాతంత్ర్యానికి రుజువుగా చెప్పారని తరతరాలుగా చెప్పుకుంటున్న ***"అర్ధరాత్రివేళ కూడా స్త్రీ స్వేచ్ఛగా, నిర్భయంగా సంచరించగలిగిననాడే ఈ దేశానికి నిజమైన స్వాతంత్ర్యం"*** అనే పసిడిపలుకులు ఆచరణలో ఎంత సుందరముదనష్టంగా ఉందో చూడలేం.

కలలుగన్న స్వదేశీకి స్త్రీ రక్షణకు గల సంబంధాన్ని అర్థం చేసుకోవాల్సిన అంశముంది. గ్రామీణ చేతి పరిశ్రమలు మహిళలకు బతుకుదెరువు చూపించే వాటిలో ఒకటి. అది గాంధీ చెప్పిన గ్రామస్వరాజ్యం అనే దానికి, దేశ స్వావలంబన, స్వాతంత్ర్యానికి చిహ్నం. అది కాస్తా నేటి గాంధీనామజపధారులే పూజారులై చేయిస్తున్న ప్రపంచీకరణ హోంఫట్‌కి హుష్‌కాకి అయిపోయింది.

లింగవివక్షకూ హైటెక్కీకరణ

ప్రపంచీకరణ పంతానంగా కొన్ని ఉదారవాద ఆర్థిక విధానాలొచ్చాయి. అవి స్త్రీలపై జరిగే హింస, వివక్షలను బాగా హైటెక్కీకరించాయి. ప్రపంచీకరణ దారిద్ర్యాన్ని, నిరుద్యోగాన్ని ఒక్కపెట్టున పెంచేస్తోంది. దానివల్ల మా ఇంటి మహాలక్ష్ములనుకునే ఆడవాళ్ల జీవితాలు మరింత ఇరకాటంలో పడ్డాయి. పని, ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయి. ఉన్న కొద్దిపాటి పనులకు ఆడవాళ్లకే ఆడజాతా పోటీ ఎక్కువైపోయింది. ఈ అసహాయత కాంట్రాక్టర్ల పాలిట వరప్రసాదం

అయ్యింది. కాంట్రాక్టర్ల, దళారీల, సూపర్‌వైజర్ల కరుణాకటాక్షవీక్షణాల మీద ఆధారపడేలా చేసింది. ఓ పూట పనికోసం తమ సర్వస్వం ఒడ్డాల్సి వస్తోందంటే ఎంత దారుణమో ఊహించండి. లైంగికదాడికి సిద్ధమై పనికెళ్లాల్సిరావడం ఎవరి పుణ్యమో ఆలోచించండి.

కుటుంబ పోషణభారం స్త్రీలే వహించే కుటుంబాల సంఖ్య బాగా పెరిగింది. గాంధీ కష్టపడ్డ "స్వదేశీ" వ్యవస్థ బదులు "విదేశీ" వచ్చి అన్ని రంగాల్లో తిష్టవేయడంతో పనుల్లోంచి, ఉద్యోగాల్లోంచి పురుషులు తీసివేయబడ్డారు. ఉన్న కొద్దిపాటి ఉపాధుల్లో తక్కువకూలీ ఎక్కువ ఓరిమితో చేయగల స్త్రీలను నింపుతున్నారు. అలా గడపదాటి కుటుంబపోషణా భారం నెత్తినేసుకున్న మహిళపై భారతీయ వ్యవస్థలోని పురుషాధిక్యతాభావం ప్రపంచీకరణకు కూడా చాలా అనువైనదిగానే ఉంది. అందుకే పీస్‌రేట్, కాంట్రాక్టు, క్యాజువల్ రకాల కార్మికులుగా ఉన్న మహిళపై శారీరక, లైంగిక హింస ఒక పరికరంగా హైటెక్కయ్యింది.

శాస్త్ర సాంకేతిక విప్లవంతో పాశ్చాత్య దేశాలు ప్రకృతిని ముడిసరుకు సాధనంగా మార్చాయి. యాంత్రికీకరణతో దోపిడీపై, హింస ఉండే నైతిక అధికారాలన్నీ తొలగిపోయాయి. ప్రకృతిపైన స్త్రీపైనా మగాడి కొత్త ఆధిపత్యం నియంత్రణలలో ఏర్పడిన నూతన సంబంధాలు స్త్రీల భాగస్వామ్యానికి ఉన్న అవకాశాలు తొలగించాయి. హింసాత్మక అభివృద్ధిలో స్త్రీలు పక్కకు నెట్టివేయబడిన బాధితులుగా మిగిలిపోతున్నారు.

వందనా శివ, స్టేయింగ్ అలైవ్ నుండి

పబ్‌ల సంస్కృతిదీ... అర్ధరాత్రే!

మరోవైపున నగరాల్లో పబ్‌లు, క్లబ్‌లు, వీకెండ్ రిసార్ట్‌ల సంస్కృతితో అర్ధరాత్రి సంచరించే ఆడపిల్లల సంఖ్య గణనీయంగా ఉంది. బోయ్‌ఫ్రెండ్స్, డేటింగ్స్, మత్తువదార్థాల వలలో చిక్కుకున్న మధ్యతరగతి యువతులు ఫాంహౌస్‌ల గాంగ్ రేప్‌లకు గురయ్యి పైకి చెప్పుకోలేక కుమిలిపోతున్నారు. ఈ తిరుగుబోతు మగవారికి జోడీలుగా, ఏం చేసినా అడ్డుచెప్పని అమ్మాయిల్ని వారికి సమకూర్చే పనిని పబ్‌లు, రిసార్ట్‌ల యాజమాన్యాలు చేపట్టాయి. అదొక ప్యాకేజీ మెనూ అవ్వడం చూస్తే గాంధీజీ మళ్లీ ఈ దేశంలో పుట్టే ధైర్యం ఉందా అని అడగాలనిపిస్తుంది.

ఈ "షరామామూలే"తో పాటు గృహహింస, కుల-మత మారణహోమాలలో స్త్రీలపై ప్రత్యేకంగా జరిగేవి, పోలీస్ లాకప్పులలో హింసలు, స్వాములు-బాబాల అత్యాచారాలు ఇలా రోజుకో వెరైటీ హింసలు తోడవుతున్నాయి. వీటికి తోడు ఆడశిశువు అని వానవనిగట్టించే శాస్త్రప్రగతి కూడా గాంధీజీ చెప్పిన అర్ధరాత్రి నిర్భయంగా తిరగాల్సినంత వరకూ కూడా రాకుండా పురిట్లోనే ఉసురు తీసేస్తోంది.

స్త్రీలకు ఆస్తిపై హక్కులేకుండా చేయడంలో భాగమే సతీసహగమనం. మంత్రగత్తెలుగా పరిగణించి చంపడమూ అలాంటిదే. కుటుంబంలో హింసకు ప్రధాన కారణాలు స్త్రీలకు సొంత ఆస్తి లేకపోవడం, భర్తల ఆస్తిపై హక్కులేకపోవడం. మగవాడినే ఆస్తికి హక్కుదారుగా గుర్తించడం. హింస ఆస్తిపై ఆధిపత్యానికి ప్రతీక.

స్త్రీ విముక్తిని ఒక దేశ వ్యవస్థకు గీటురాయిగా చేసిన గాంధీజీ ఈనాటి దారుణ అకృత్యాల్ని ఏ మాత్రం ఊహించి ఉండరు. కడుపులోనే స్త్రీల ఊపిరి తీసేసే ఆధునికతను గాంధీజీ వ్యతిరేకించి ఉండేవారు. ఆ మాటకొస్తే ప్రపంచీకరణ ఆయన చెప్పిన స్వదేశీకి పూర్తి వ్యతిరేకం కనుక ప్రపంచీకరణపై, స్త్రీలపై అమానుషత్వంపై పోరాడటానికి మహిళా ఉద్యమంలో తప్పనిసరిగా చేరి ఉండేవారు. ☆



- డాక్టర్ నాగినేని భాస్కరరావు,
హైదరాబాద్

విటమిన్ - డి ఒక హార్మోన్

మన శరీరానికి విటమిన్లు చాలా అవసరం. శరీరంలో తయారు కాకపోవడం అనే లోపం వల్ల ఆహారం నుంచి మాత్రమే లభించే పదార్థాన్ని విటమిన్ అని నిర్వచించవచ్చు. ఈ విటమిన్లు రెండు రకాలు. కొవ్వులో కరిగే విటమిన్ ఎ, డి, ఇ, కె అనే విటమిన్లు. నీటిలో కరిగే విటమిన్ బి - కాంప్లెక్స్‌కు చెందినవి. ఇప్పుడు విటమిన్ - డి గురించి తెలుసుకుందాం.

తగినంత సూర్యరశ్మి శరీరానికి సోకినట్లయితే ఆహారంలో విటమిన్ - డి అక్కరలేదు. నిజానికి జీవక్రియలో ఈ విటమిన్ జడత్వంగా ఉంటుంది. శరీరంలో మూత్రపిండాలు దీనిని తయారుచేస్తాయి. కనుక ఇప్పుడు ఈ విటమిన్‌ను శక్తివంతమైన హార్మోనుగా పరిగణిస్తున్నారు. కనుక ఇది విటమిన్ కాదు ఒక హార్మోన్ అని చెప్పుకోవచ్చు. మన శరీరంలో విటమిన్ - డి ఆహార రూపాలున్నాయి. అవి విటమిన్ - డి2 (కాల్సిఫెరాల్), విటమిన్ - డి 3 (కోలికాల్సిఫెరాల్). వృక్ష సంబంధమైన ఎర్గోస్టిరాల్ - అతి నీలలోహిత కిరణాలు సోకడం వల్ల విటమిన్ డి2గా మారుతుంది. కాబట్టి దీనిని ఎర్గో కాల్సిఫెరాల్ లేక ప్రో విటమిన్ డి2 అంటారు. కొలెస్టరాల్ తయారీకి ముందుండే 7-డి-హైడ్రోకొలెస్టిరాల్ అనే పదార్థం నుంచి విటమిన్ డి3 లభిస్తుంది. చర్మం సూర్యకాంతికి గురైనప్పుడు అతి నీలలోహిత కిరణాల వల్ల 7-డి-హైడ్రో కొలెస్టిరాల్ విటమిన్ డి3గా మారుతుంది.



ఎముకలు, జీర్ణకోశం, మూత్రపిండాలు ఈ విటమిన్ ప్రాథమిక ధాతువులు. ఇది ప్రేవుల నుంచి కాల్షియం, ఫాస్ఫరస్ శోషణను ప్రేరేపిస్తుంది. మూత్రపిండాల నాళం ద్వారా కాల్షియం, ఫాస్ఫరస్ ఖనిజాలను తిరిగి శోషించడాన్ని ఎక్కువ చేస్తుంది. పై చర్యల ద్వారా ఈ విటమిన్ రక్తంలో కాల్షియం, ఫాస్ఫరస్‌లను పెంచుతుంది. ఈ విటమిన్ లోపం వల్ల కండరాల బలహీనత ఏర్పడుతుంది. వ్యాధి నిరోధక నియంత్రణ, పెరుగుదల, జీవకణాల విపులీకరణలో ఈ విటమిన్ పాత్ర వహిస్తుంది.

విటమిన్ - డి రోజువారీ అవసరం ఎంత ఉంటుందో నిర్ణయించడం కష్టం. ఎందుకంటే ఆహారంలో ఎంత ఉంటుందో, సూర్యరశ్మి ద్వారా చర్మం ఎంత తయారు చేస్తుందో నిర్ణయించడం కష్టం. ఎందుకంటే పెరుగుదల సమయంలో, గర్భిణీ స్త్రీలకు రోజుకు 400 అంతర్జాతీయ యూనిట్లు అవసరం.

విటమిన్ - డి లోపం వల్ల ఎముకల్లో సరిగ్గా ఖనిజీకరణ జరగక చిన్న పిల్లలో రికెట్స్ వ్యాధి, పెద్దల్లో ఆస్టియోమలేసియా వ్యాధి వస్తుంది.

ఈ విటమిన్ లోపానికి అనేక కారణాలున్నాయి. సూర్యరశ్మి తగినంతగా లేకపోవడం, ఆహారంలో తక్కువగా తీసుకోవడం, కొన్ని జబ్బుల వల్ల లేదా మలం ద్వారా ఎక్కువగా నష్టపోవడం, నెఫ్రాటిక్ సింద్రోమ్, విటమిన్ - డి జీర్ణక్రియలో అసాధారణ స్థితి - కాలేయపు జబ్బులు, దీర్ఘకాలిక మూత్రపిండాల జబ్బులు, విటమిన్ - డితో సరిగ్గా లేని సంబంధం - మధుమేహం, కార్టికోస్టెరాయిడ్ థెరపీ, ఆస్టియోపోరోసిస్ వంటివి.

చేప, చేప కాలేయంలోని నూనెల్లో విటమిన్ - డి ఎక్కువగా ఉంటుంది. వెన్న, జున్ను, కోడిగుడ్డు పచ్చసొన, మార్గరిన్, వనస్పతి మొదలైనవి. కాలేయం, ఎండలో ఉండే చర్మం ఈ విటమిన్‌ను తయారు చేస్తుంది. ☆

కథ

మొలకలపల్లి కోటేశ్వరరావు

అప్పొద్దు... ఆస్తి కావాలి

"ఎంతపని చేశావురో దేవుడో... ఓర్నీ పాడెగట్ట... నీ దెవసం జెయ్యా... నీకేం పోయేకాలమొచ్చిందిరో..." అంటూ పెద్దగా ఏడుస్తూ... అరుస్తూ... ఒక్క ఉదుటున లేచి కొడుకు సింగయ్య చేతిలో ఉన్న కర్రను లాగేసుకుంది సుబ్బులు.

సింగయ్య కర్రతో కొట్టిన దెబ్బకి సోమయ్య తలచిట్లింది. రక్తం ధారాపాతంగా కారుతోంది.

''కనిపెంచిన నేరానికి ఎంతపని చేశావురా... నీకిదేం పోయే కాలం రా...? అబ్బ తల వగలకొడతావంట్రా సచ్చినోడా...?" కారుతున్న రక్తాన్ని పమిట చెంగుతో తుడుస్తూ అంది సుబ్బులు.

అప్పటికే ఇరుగుపొరుగు జనం చాలా మంది చేరారు.

''ఎంతపని చేశావురా సింగాయ్? తండ్రిని పట్టుకుని అంత దెబ్బ కొడతావంట్రా? తల పగిలి చూడు ఎంత నెత్తురు కారుతోందో..! మడిసిని మించిన కోపమెందుకు వచ్చిద్దిరా?" పక్కింటి నారాయణ కోపంగా అన్నాడు.

"లేకపోతే ఏంది బాబాయ్? ఎంతసేపటికీ ఆయన మాటే చెల్లాలంటే ఎట్ట? నేను కాబట్టి ఇంతటితో పోనిచ్చా? ఇంకొకడైతే చంపవతల పారేసేవాడు"

"ఇప్పుడేమైందిరా? చంపూ... నీకే అడ్డూ ఉండదు" నెత్తురుకు చేయడ్డం పెట్టుకుంటూ అన్నాడు సోమయ్య.

"నువ్వూరుకోవయ్యా. మాట్టాడవాకు. లేనిపోని గొడవెందుకు?" అంది సుబ్బులు.

పక్కనే ఉన్న బ్యారన్ దగ్గరకు కూలికెళ్ళున్న సింగయ్య భార్య భారతికి ఈ గొడవ తెలిసింది. పరిగెత్తుకుంటూ అక్కడికొచ్చింది. ఒక వైపు భర్త సింగయ్య రొప్పుతూ, కోపంగా అరుస్తూ నిలబడి ఉన్నాడు. మరోవైపు మామ నెత్తురోడుతూ... పరిస్థితినర్థం చేసుకుందామె.

"మంచి పనే చేశావుగానీ... ఇంక పో లోపలికి" భర్తను అక్కడనుంచి పక్కకు తీసుకుపోవడానికి ప్రయత్నించింది భారతి.

"ఛ...పో అవతలికి. నువ్వు గనీ నోరెత్తావంటే... పళ్లు రాలి పోయినయ్యే?" తన కోపాన్ని భార్యమీద చూపించాడు సింగయ్య.



ఊళ్లోని వారు సోమయ్యను ఆసుపత్రికి తీసుకెళ్లారు. కొంతసేపటికి సింగయ్య కోపం చల్లారింది. "అనవసరంగా తొందరపడ్డానా?" అని రెండు మూడు సార్లను కున్నారు. తనని తనే సమాధాన పరుచుకున్నాడు.

సోమయ్య మూడెకరాల రైతు. వ్యవసాయం కలిసి రాక... అప్పులు చేశాడు. ఆస్థి మొత్తం అమ్మినా అప్పులు తీరని పరిస్థితి. చేసేదేం లేక పొలం అమ్మాలని ఆలోచన చేశాడు. ఆమాటే కొడుకుతో అన్నాడు.

"పొలం మొత్తం ఎట్టా అమ్ముతావు నాయనా? నా భాగం నాకుపంచి తరువాత నీ తంటాలేవో నువ్వు పడు" అన్నాడు కొడుకు.

"ఒరేయ్... తండ్రి ఆస్తిలోనే కాదురా బిడ్డ భాగం పంచుకోవాల్సింది. అప్పుల్లోనూ భాగం పంచుకోవాలి."

"నిన్నసలు బాకీలెవడు చేయమన్నాడు. చేసేటప్పుడు తీర్చాలని తెలీదా? నీ బాకీలతో నాకేం సంబంధం లేదు. నువ్వు సంపాదించి కుప్పలు పోసిన ఆస్థి నాకేం ఇయ్యొద్దు. మా తాత సంపాదించిన పొలంలోనే నాకు భాగం పెట్టు. తండ్రి స్వార్జితంలో కొడుక్కు హక్కు లేకపోయినా తాత ఆస్థిలో ఉంటుంది కదా" అన్నాడు సింగయ్య.

పొలం విషయంలో, అప్పు విషయంలో ఈ తగాదా మూడు నెలలుగా అబ్బా కొడుకుల మధ్య జరుగుతోంది. పొలం కలిసి రాకపోవడం, అప్పులు పెరగడంతో పాటే తండ్రీ కొడుకుల మధ్య తగాదాలు ఇంకా పెరుగుతున్నాయి. ఒకరు ఎద్దెం అంటే... మరొకరు తెడ్డెం అనుకోవడం మొదలైంది. సింగయ్య ఇంటి ముందున్న ఖాళీ స్థలంలో పూరిపాక వేసుకున్నాడు. భార్యతో కలిసి వేరుకాపురం పెట్టాడు.

బాకీల వాళ్ల ఒత్తిడి ఎక్కువైంది. దాంతో సోమయ్య పొలం బేరం పెట్టాడు. సింగయ్య ఒప్పుకోలేదు. మాటా మాట పెరిగింది. కోపం పట్టలేక సింగయ్యకి తండ్రిని కర్రతో కొట్టడంతో తల చిట్లింది.

వారం రోజుల తరువాత వాళ్ల సమస్యను పరిష్కరించడానికి పెద్దమనుషులొచ్చారు.

"లక్షా ఎనభై వేలయిందిరా సింగయ్యా. మొత్తం బాకీ మీ పొలం ఎకరం యాభైవేలకంటే ఎక్కువ చేయదు. పొలమంతా అమ్మినా బాకీలు పూర్తిగా తీరేట్టు లేవు. ఏం చేద్దాం" ఒక పెద్దమనిషి అడిగాడు.

"నేను కాదు గదా బాకీలు చేసింది. నా భాగం పొలం పంచి ఇచ్చి మీరే చేయండి బాబాయ్ ఎలాగో" అన్నాడు సింగయ్య.

ఎవరెన్ని చెప్పినా సింగయ్య తన పట్టు సడలించుకోలేదు. కుటుంబ సంబంధాల్లో మానవీయసంబంధాల పట్టుకంటే డబ్బు పట్టు అంతగట్టిది మరి!

"సింగయ్య మాటల్లోనూ ధర్మముంది. ఈ అప్పు నిజానికి అతను చేసింది కాదు. సోమయ్య భాగం పొలాన్ని అమ్ముకుని వచ్చిన డబ్బు సరిసమానంగా భాగాలు చేసి అప్పులవాళ్లంతా పంచుకోండి" అని పెద్దమనుషులు తీర్పు చెప్పారు. చేసేదేమీ లేక అప్పుల వాళ్లు తప్పనిసరై తలొంచారు.

తలొంచుకు నిలబడ్డ తండ్రి నెత్తిన పడిన నాలుగు కుట్లు అందరికీ కనబడుతున్నాయి. కుటుంబసంబంధాల్లోని పగుళ్లు ఎవరికీ కనబడ్డం లేదు. వాటికి ఏ కుట్లు వేయాలి? ఎవరు వేయాలి ? ✩



ప్రైవేట్ ఇంటర్వ్యూ

ఉదయశంకర్

జమ్మిచెట్టు... వాగ్దానబాణాలు

"అయ్యవారికి చాలు నాలుగు వరహాలు...పిల్లవాళ్లకు చాలు పప్పుబెల్లాలు...మీ దయా మామీద కొంచెముంటే చాలు..."

పొరుగూరి పిల్లలు తమ ఊళ్లో బడిలేకపోవడంతో ఈ వూరొచ్చి చదువుకుని ఇంటిబెల్ కొట్టగానే తిరిగెళుతున్నారు. ఊరి పొలిమేర కదా...జనం ఎవ్వరూ ఉండరు. మర్రిచెట్టు, ఊడలు, ఆ పక్క స్మశానం...రోజు వెళ్లే అలవాటే అయినా పిల్లలు దసరా కోసం బడిలో నేర్పుతున్న ఆ పాటను పైకనుకుంటూ వస్తున్నారు. వాళ్లకెదురు వస్తూ మొన్నటి మున్సిపాలిటెన్నికల్లో నిలబడి గెలిచిన, ఓడిన, ఊడిన చిన్నాచితకా ఛోటామోటా లీడర్లు తమ భుజాలమీద ఏదో బరువుతో వస్తున్నారు. "అయ్యవారికి చాలు నాలుగు వరహాలు" అన్నమాట "నాలుగు సీట్లు" అన్నట్లు పచ్చచొక్కా ఆయనకు వినబడి అప్పుడే మన ప్రతిష్ట పిల్లలదాకా పాకిపోయిందే అనుకున్నారు. వారి భుజంమీది బరువు ఇంకా పెరిగినట్లు ఫీలయి, మరింత కుంగిపోయాడు. పిల్లలు పాడే సదరు దసరాసాంగ్‌లోని "పిల్లవాళ్లకు చాలు పప్పుబెల్లాలు" అన్నమాట తమ గులాబీరంగును చూసేనని మరింత ఇదైపోయారు దంచుడు వీరులు. వారయితే వెంట తెచ్చుకున్న రెండే రెండు పూచికపుల్లల్లాంటివాటిని కూడా ఎంతో బరువుగా మోస్తున్నారు. ఇక మిగిలిన చివరి స్టాంజా "మీ దయా మా మీద కొంచెమయినా.." అనేది తమనేకదా అడిగేది అన్నంత ఫీలయి అందరికన్నా పెద్ద మోపు ఎత్తుకొస్తున్న త్రివర్ణ పతాకధారులు ఎంతో ఇదై పోతున్నారు. మర్రిచెట్టు వద్దే తమ మకాం అనుకుంటున్న భేతాళ్ పజిల్డ్ చూపులకు విక్రమార్కుడు సమాధానంగా, "చూడు మై డియర్ భేతాళమా...రాబోయేది దసరా కదా...అంతకన్నాముందే వేసిన ఎన్నికల వేషాలు చాలించి, తమ వాగ్దాన బాణాలను జమ్మి చెట్టునెక్కించేందుకు బయలుదేరారు. మన క్యాంపు ఊడలమర్రిచెట్టు నుంచి శమీపూజల జమ్మిచెట్టుకి మారిస్తే... మంచి ఇంటర్వ్యూలు దొరుకుతాయి పదా మరి! బీవీ టీవి ప్రతినిధులు ఇక్కడక్కూడా తయారవ్వాలా అని చంద్రబాబయ్య సిగ్గుపడి పోతున్నారు. ఎక్కడైతేనేమిటి...ఈ జమ్మిచెట్టు దగ్గరయినా మన బాట రాజీవ్‌బాట, ఇందిరమ్మ మాటేనంటూ రాజశేఖరయ్య తమ ఛాతీని ఎకరం మేర పెంచారు. ఇప్పటికొచ్చిన వార్తలు చాల్లేదా...తమనింకా పేపర్లనిండా దంచాలా...టీవీల్లో తమ ఫోజుని ఇరగదియ్యాలా అనుకుంటూ... కనబడకుండా ఉంటే పోలా అని జమ్మిచెట్టు బ్యాక్‌సైడుకి చంద్రశేఖరయ్య, నరేంద్రయ్యలు జాయింట్‌గా టర్నింగిచ్చుకున్నారు.

అయినా వదిలిపెట్టలేదు మన బి తాళ్. తన కెమేరా జమ్మిచెట్టు మీదకు పోనిచ్చాడు. ఖాళీగా ఉన్న చెట్టు కొమ్మల్ని ఫోకస్ చేస్తున్నాడు.

వి మార్క్ : ఇక్కడ ఈ జమ్మిచెట్టు మీది ఆయుధాల కట్ట ఏమైందని జనమంతా బెంబేలు పడుతున్నారండి. మరి మీరేమో భుజాల మీద మోసుకొస్తున్న వాటిని చూస్తుంటే...

చంద్రబాబయ్య : మీ అనుమానం కరెక్టేనని మొట్టమొదటగా తెలియజేసుకుంటున్నాను. అయితే ఇవి మామూలు బాణాలు కాదనీ...మొన్నటి మున్సిపాలిటి ఎన్నికలకోసం వాడిన వాగ్దానబాణాలని విన్నవించుకుంటున్నాను. అయితే వాటిని మర్యాదగా మళ్లీ యధాస్థానంలో జమ్మిచెట్టెక్కించడానికే ఇక్కడ కొచ్చామని తెలియజేసుకుంటున్నాను.

వి మార్క్ : రాజశేఖరయ్యగారూ మీరు కూడా ఇదే పద్ధతిలో...

రాజశేఖరయ్య : మాదేనేంటి. ఇక్కడ మా అందరిదీ జెండాలు, ఎజెండాలు వేరైనా ఎన్నికల మంత్రాంగం, వాగ్దానాల తంత్రాంగం ఒక్కటేనని చెప్పు... తున్నానండీ... మేం కూడా తరతరాలుగా వంశాచారం వలె మా వెనుకటి నాయకులుపయోగించిన వాగ్దానబాణాలే మేము కూడా కొంచెంకొంచెం భాష మార్చి ఉపయోగిస్తున్నామండీ.

వి మార్క్ : చంద్రబాబయ్యగారూ...ఈసారి ఎన్నికల్లో ఎవరితో పొత్తు లేదని సోలో రోడ్ షోలు చేశారు కదా...ఎంతగా రోడ్డున పడ్డా మీ పోలింగ్ డబ్బా గలగలలాడకపోవడానికి కారణం ఏవిటి?

చంద్రబాబయ్య : ఇదుగో చూడండి... మేం తిరిగి జమ్మిచెట్టుమీద పెడుతున్న మా వాగ్దానబాణాల సాక్షిగా చెబుతున్నాను. మా విధానాలను గానీ, మా వాగ్దానాలను గానీ జనం తిరస్కరించలేదని మనవి చేసుకుంటున్నాను. ముఖ్యమంత్రి వారి పార్టీ చేస్తున్న

రౌడీయిజం, గూండాయిజం వల్లే ఇలా అయ్యామని చెబుతున్నాను. వారు కొనుగోళ్లు, అమ్మకాలకు వీలుగా ఈ పరోక్ష ఎన్నికల పద్ధతి పెట్టి మా వాళ్లను కొనేశారు. కిడ్నాపులు చేశారు. ఏకగ్రీవాలు చేశారు. పరోక్ష ఎన్నిక విధానం ప్రజాస్వామ్యానికి విరుద్ధమండి. మేం ప్రత్యక్ష ఎన్నిక విధానం అమలు చేశాం. మాకు లాగా ప్రత్యక్ష ఎన్నిక విధానం అమలుచేసి చూడమనండి. ఎవరు గెలుస్తారో చూసుకోండి.

వి మార్క్ : దీనికి మీ సమాధానమేమిటి రాజశేఖరయ్య గారు?

రాజశేఖరయ్య : రౌడీయిజం, గూండాయిజం, కిడ్నాపిజం వారికే తెలుసన్నట్లు వారి పాలనలో చేస్తే మేం ఏం చేశాం చెప్పండి. కానీ ఇప్పుడేదో మేం చేసేటప్పటికే తప్పనట్లు మాట్లాడ్డం ఏం బాగోలేదని విన్నవించుకుంటున్నాను అధ్యక్షా...సారీ...ప్రజలారా... అయినా ప్రజలు మా సంవత్సరన్నర ప్రజాపరిపాలన చూసి మెచ్చిన జనం మాకే అధికారమిచ్చారు. మున్సిపల్ స్థానిక పరిపాలన తిరుగులేని మెజారిటీతో అప్పజెప్పారు. ఇది మా విజయం. మాకు ప్రజలిచ్చిన విజయం. అందుకు మేం ప్రజలకెంతో రుణపడి ఉంటాం.

వి మార్క్ : ప్రపంచబ్యాంకు పెట్టిన షరతుల వల్ల పురపాలక సంఘాలకు ఎలాంటి అధికారాలు లేని దిష్టిబొమ్మల్ని చేశాక ప్రజలకేం న్యాయం చేయగలరని విజ్ఞులు, వామపక్షాల నాయకులు స్పష్టంగా ఆరోపిస్తున్నారు. మరి ప్రజల రుణమెలా తీర్చుకుంటారు. వాళ్లకెలా ప్రత్యుపకారం చేస్తారంటున్నారు?

రాజశేఖరయ్య : ఈ సమస్య ఈనాటిదికాదు. ఆ మాటకొస్తే అది గత పాలకుడయిన చంద్రబాబయ్యే అలాంటి షరతులను అమలుచేసేశారు. ఇక మేం చేసేదేవుంది. మేమూ అమలుచేయాల్సిందే మరి ఏం చేస్తాం. అయినా ఇలాంటి ఇరకాటంలో పెట్టే ప్రశ్నలు మా ఈ సంతోష సమయంలోనైనా వేయరాదని విజ్ఞప్తి చేస్తున్నాను మిత్రులారా...ఎందుకంటే మేం పదేపదే వాగ్దాన బాణాలుగా వదిలిన రేషన్‌కార్డుల విషయంలో కూడా ప్రపంచబ్యాంకు వారి అభ్యంతరముంది. ఆ విషయంలో ఎలా తప్పించుకోవాలా అని ఛస్తుంటే మళ్లీ మీరు అలాంటిదే అడిగి, ప్రపంచాధినేతకు నాపై కూడా కోపం వచ్చేలా ఇరికించవద్దని ఆఫ్ ది రికార్డ్ పూర్వకంగా మనవి చేసుకుంటున్నాను మిత్రమా. లేదంటే మా గులాబీ దొరల్లాగా ఆ జమ్మిచెట్టెనక్కి దాక్కోవలసి వస్తుందని మనవి.

బి తాళ్ : (తన కెమేరా పుచ్చుకుని జమ్మిచెట్టు వెనుక దాక్కున్న నరేంద్రయ్య, చంద్రశేఖరయ్యలను తన కెమేరాలెన్స్‌ల్లోకి లాక్కున్నాడు) అయ్యా తవరి దంచుడు, నరుకుడు ఇంత ప్రతిఫలాన్నిస్తుందని ఎందుకు ఊహించలేకపోయారో మా ప్రేక్షకులకు వివరించుతారా?

చంద్రశేఖరయ్య : ప్రస్తుతం దంచడానికి... క్షమించండి... చెప్పడానికి ఏమీ లేదని తెలియపర్చుకుంటున్నాను.

నరేంద్రయ్య : మేం ఇదివరకే చెప్పినట్లు ఏ త్యాగానికైనా సిద్ధమేనంటున్నాం. ఇక ఇంతటితో వదిలేస్తే మా వాగ్దానబాణాలు జమ్మిచెట్టు మీద జాగ్రత్తగా దాచుకుని మళ్లీ ఎన్నికలప్పుడు వచ్చి తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాం.

వెళ్లిపోతున్నట్లుగా కొంత దూరం వెళ్లి జమ్మి చెట్టు ఆ వైపు నక్కి బి తాళ్ తన కెమేరా ఈ నాయకమన్యుల పైనే ఎక్కుపెట్టాడు. పాలకపక్ష వినాయకులందరూ తమ వాగ్దానబాణాలను జమ్మిచెట్టు పైకెక్కించి చేతులు దులుపుకోవడం ప్రజలప్రమత్తంగా ఉండమని హెచ్చరించడానికి పనికి వస్తుందని షూట్ చేశాడు. ☆

సెన్స్ కామన్ సెన్స్

నాగసూరి వేణుగోపాల్

ఎందుకు చేస్తున్నామబ్బా...!

"ఇదేంటే... మధ్యాహ్నంపూట నిద్ర పోతున్నావా ఏంటి... తలుపులు దబదబ బాదినా జవాబు లేదు..." అంటూ పెరటి గుమ్మంవైపు చొరబడివచ్చింది సుకృతి.

"అదేం కాదు.. చెట్టు మీద పక్షులు విచిత్రంగా అరుస్తుంటే వింటున్నా... అందువల్ల గమనించలేదు" అంది ప్రకృతి సంజాయిషీగా.

"టీవీలో వచ్చే ఏ దిక్కుమాలిన సీరియల్లోనో మునిగి వుంటావనుకున్నా... పర్వాలేదు. ప్రకృతిని పరిశీలిస్తున్నావా? మంచిదే!"... అని సుకృతి చిన్న ప్రసంగం లంకించుకోబోయింది.

అంతలో ప్రకృతి అడ్డుపడి, "నీవు పాలను, నీళ్లను వేరు చేసినట్టు మాట్లాడతావు కదా.... ఇది చెప్పు" అంది.

"హమ్మా... సరే ఏం చేస్తాం... అడుగు. అయితే ఉచితంగా సమాచారం పొందడం భావ్యం కాదు. యూజర్ ఛార్జెస్ ఉంటాయి సుమా... ప్రస్తుతానికి ఓ కప్పు కాఫీ ఇవ్వు... మిగతాది మళ్లీ చెబుతా" అంటూ సుకృతి తనే వంటగది వైపు నడిచింది.

"ఆ మధ్య నాకు దూరపు వరస పిన్ని... ఆస్పత్రిలో ఉండాల్సి వచ్చింది. ఆమె భర్తకు శస్త్ర చికిత్స అని రెండు వారాలు వున్నార్లే" అంటూ కాఫీకి సిద్ధం చేస్తోంది ప్రకృతి.

"అసలు విషయం చెప్పవే తల్లి" అది యూజర్ ఛార్జీల సుకృతి.

"మా పిన్ని వాళ్లాయనకోసం హాస్పటల్లో ఇంతా చాకిరి చేసిందా...ఆ డాక్టరునీ, ఈ డాక్టరునీ పట్టుకుని ప్రాణాలు



తీసిందా...మా బాబాయిని బాగుచేసిన ఆ డాక్టర్లు, నర్సులు-కాంపౌండర్లను మర్చి పోయారు...వరలక్ష్మి వ్రతం చేసుకోలేక పోయానే అని మా పిన్ని ఒకటే బాధపడిపోతోంది. భర్త ఆరోగ్యంగా తిరిగొచ్చాడనే విషయం కన్నా వరలక్ష్మి వ్రతం చేయలేదన్న దాని గురించి ఎక్కువ దిగాలుపడుతోంది. ఎందుకో ఆవిడ ఆలోచనకు అర్థం లేదనిపిస్తోంది. నీవేమంటావ్ సుకృతీ?"

"పూజనీకు పలారం నాకు" అంటారే - అలా వుంది వాలకం" అంది సుకృతి కాఫీ తాగుతూ. "మనకు బొత్తిగా సెన్స్ లేదు... కామన్ సెన్స్ అసలే లేదు." అని కూడా అంది.

"తిట్టకుండా అంటే ఏవిటో చెప్పకూడదటే"

"సెన్స్ అంటే బుద్ధి, జ్ఞానం,అర్థం, భావం! ఇంక కామన్ అంటే అసలు లేనిది అని అర్థం చెప్పుకోవాలి వ్యతిరేకంగా... మనం చేసే పనులకు పరమార్థం ఏమిటో, అవి ఎవరి కోసమో తెలియకుండా ఆచరించేస్తూ ఉంటాం... నల్ల పిల్లి ఎదురొస్తే ఆగిపోతాం... ఎందుకు ? దానికి ఏమిటర్థం? ఎందుకాగిపోతామో, ఎందుకాగాలో తెలుసా? తెలియకుండానే మన పెద్దాళ్లో మనకు ముందోళ్లో అలా చేశారని ఆగిపోతాం...' అంటూ నిట్టూర్చి కాఫీ నగం తాగేసింది. వితంతువు ఎదురొచ్చిందనీ ఆగిపోతారు...అదీ ఎందుకో తెలియకుండానే ఆచరించేస్తారు.

అదే తరహాలో మీ పిన్ని తన నుదిటి కుంకుమ, సౌభాగ్యం కలకాలం ఉండాలని, అందుకు వరలక్ష్మీ వ్రతం లాంటివి చేస్తారని చిన్నప్పటినుంచి చూనుంటుంది కదా. అది చేయకపోయేటప్పటికి ఇలా ఫీలయ్యిపోయుంటుంది... వైద్యశాస్త్రం బాగా అభివృద్ధి చెందని రోజుల్లో భర్త ఆరోగ్యంగా వుండాలంటే ఈ పూజలు, వ్రతాలు ప్లాను చేసి వుంటారు. ఈ విషయాలు తెలుసుకోకుండా - గుడ్డెద్దు చేలో బడినట్టు సాగితే ఇలానే ఉంటుంది. మనం పనులు ఎందుకు చేస్తామో తెలిస్తే...అవి చేయకపోతే వచ్చే సమస్యలు బోధపడతాయి. అదేదో సినిమాలో చూశా... తుంటరి వెధవ కామెంటు చేశాడని అక్కడున్న ఆడాళ్లంతా పడి కొట్టడానికి దిగిపోయారు. వాడేమో తెలివిగా పారిపోతే మన అమ్మలక్కలకే దెబ్బలు మిగిలాయి. ఇలాగే ఉంటాయి ఆలోచించకుండా చేసే పనులు" అంటూ కప్పు ఖాళీ చేసింది సుకృతి.

"అన్నట్టు మీ పిన్నే కదా, నా మాటలు నిన్ను నొప్పించాయేమో ప్రకృతీ" అంది.

దానికి సుకృతి పద్యం ట్రైపులో "బుద్ది చెప్పేవాడు గుద్దితేనేమయా?" అంది.

☆

ఓ ఊరి కథ

హేమలత

మత సామరస్యానికి ప్రతీక

బడాపహాడ్

అది నిజామాబాద్ జిల్లా...వర్ని మండలం...దట్టమైన అటవీ ప్రాంతం...అంటే కచ్చితంగా చీమలు దూరని చిట్టడవి, కాకులు దూరని కారడవి అని ఊహిస్తే...మీరు తప్పులో కాలేసినట్లే. ఎందుకంటే...ఇది జనావహప్రాంతం. ఇక్కడికి ప్రతిరోజూ అనేక మంది ప్రజలొస్తుంటారు. వీరిలో మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలవారూ ఉంటారు. ఇక్కడేదో పుణ్యక్షేత్రం ఉండుంటుందనుకుంటున్నారా. నిజమే... వీరంతా ఈ అటవీ ప్రాంతంలోకి తరలిరావడానికి కారణం బడాపహాడ్. ప్రజలు కులమతాలకతీతంగా ఇక్కడున్న షాదుల్లాదర్గాను సందర్శించడానికొస్తుంటారు. ఇక్కడ షాదుల్లా హుస్సేనీ కొలువుదీరి ఉంటాడనీ, ఆయన్ని కొలిస్తే తమ కోరికలు తీరుతాయనీ ఇక్కడి ప్రజల విశ్వాసం.

ఇంతకీ ఎవరీ షాదుల్లా హుస్సేను? దట్టమైన అడవిలో ఆయన కొలువుండడమేంటి? తెలుసుకోవాలనుంది కదూ.

అవి నిజాం నవాబు తండ్రి మహబూబ్ రాజ్యాన్నేలుతున్న రోజులు... మహారాష్ట్రలోని జుల్నా తాలూకాకు తహసిల్‌దారుగా షాదుల్లా ఉండేవారు. రాష్ట్రాన్ని కరువు కబళించింది. ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. అది చూసిన హుస్సేనీ మనసు వికలమైంది. ఖజానాలో ఉన్న డబ్బంతా ప్రజలకు పంచిపెట్టాడు. ఫలితంగా ఖజానా నిండుకుంది. ఈ విషయం రాజుకు తెలిసింది. ధనాన్ని జమచేయాలని షాదుల్లాపై ఒత్తిడి తీసుకొచ్చారు. అంత పెద్ద మొత్తాన్ని వెంటనే షాదుల్లా నర్దలేకపోయాడు. జాప్యాన్ని రాజు సహించలేకపోయాడు. అతని కోపం తారాస్థాయికి చేరింది. షాదుల్లా చేసింది రాజద్రోహమనీ, అతనిని బంధించి తీసుకురావాలనీ సైనికులనాదేశించారు.

షాదుల్లా అక్కడినుంచి పారిపోయాడు. సైనికులతన్ని వదల్లేదు. ఇలా సైనికుల నుంచి తప్పించుకుంటూ... నిజామాబాద్ జిల్లా వర్ని మండలం జలాల్‌పూర్ అటవీ ప్రాంతానికి చేరుకున్నాడు. అది తనకు సురక్షిత ప్రాంతమని గ్రహించి, తలదాచుకున్నాడు. అతనితో పాటు పేష్కారి రామన్న ఉన్నారనీ, గుర్రం, కుక్క ఉన్నాయనీ ప్రజలు చెబుతుంటారు. ఎంత ప్రయత్నించినా సైనికులకతని జాడ దొరకలేదు. దాంతో వారు ప్రతి ప్రాంతంలోనూ నిఘా వేశారు. జలాల్‌పూర్‌కు చెందిన ఒక గొల్ల స్త్రీ ప్రతిరోజూ ఒక అటవీ ప్రాంతానికి పాలు తీసుకెళ్లడాన్ని సైనికులు గమనించారు. ఆమెను అనుసరించారు. షాదుల్లా దాగున్న ప్రదేశానికి చేరుకున్నారు. అతనిని బంధించబోయేంతలో...షాదుల్లా తన చేతిలోని బెత్తంతో భూమిపై కొట్టాడనీ, అది రెండుగా చీలిపోయిందనీ, సైనికులు చూస్తుండగా...షాదుల్లా భూమిలో గుప్తమయ్యాడనీ ప్రజల విశ్వాసం. ఈ ప్రాంతాన్నే బడాపహాడ్ అంటారు. పేష్కారి రామన్న గుట్ట కింద గుప్తమయ్యారని ప్రజలు నమ్ముతారు. దీన్ని రామన్న లంక అని పిలుస్తారు. ☆

మందు రాసినా తగ్గలేదే ...!

మొన్న నీ మోకాలికి గాయం తగిలిన చోట మందు రాయమని చెప్పాగా తగ్గిందా" అనడిగాడు డాక్టర్ రెండోసారి తన దగ్గరికొచ్చిన పేషెంట్‌ను

"లేదు డాక్టర్" చెప్పాడు పేషెంట్

"ఏం" అన్నాడు డాక్టర్

"గాయం తగిలిన చోటే కాక చుట్టూరా నేలమీద మీటరు దూరం వరకు మందు రాశా. ఐనా తగ్గలేదెందుకో ?" అన్నాడు పిచ్చాసుపత్రి నుండి పారిపోయి వచ్చిన ఆ పేషెంట్

\- పెండెం జగదీశ్వర్

"వందేమాతరనాదం"

జాతి సింహనాదం జన జాగృత నినాదం
మరల మరల మార్మోగనీ జన చైతన్య నినాదం
మన పౌరుషాన్ని గురుతు చేయు ఉత్తేజిత నాదం
వందేమాతరనాదం భారతమాత కీర్తి నినాదం

రవీంద్రుని గళం నుండి వెలువడ్డ బంకీం గీత నాదం
మహో ఉద్యమంగా దేశమంత
మార్మోగిన నినాదం
భరత జాతినంతటిని
ఒక త్రాటిన నడిపిన మాతరనాదం
బ్రిటీష్ వారి గుండెను
ఆదరగొట్టిన ప్రళయ నినాదం

విప్లవాగ్ని అల్లూరి నినదించిన
మహోద్గీతనాదం
నేతాజీహింద్‌ఫౌజ్ జాతీయ
గీతంగా గైకొన్న నినాదం
గాంధీజీ దేశ భక్తి పూరితుపై
పలికిన మహానినాదం

ఎందరెందరో అసువులు వీడుచు పల్కిన
అంతిమనాదం
నాడు, నేడు, రేపు కూడా దేశభక్తి
ఉత్తేజిత ద్వినాదం
విశ్వబ్యాంకు అగ్ర రాజ్యాధినేతలను
నిలువరించ
నేడు మళ్లీ పలకాల్సిన నినాదం

- పేటేటి రత్నం.



జలమా... నా ప్రాణమా
బొట్టు బొట్టూ
నిన్నెలా దాచుకోను

అమ్మకానికి బ్రిటన్!

ఎవరైనా కొనటానికి సిద్ధంగా ఉన్నారా? అయితే 5.8లక్షల కోట్ల పౌండ్లను చెల్లించగలిగి ఉండాలి. అంటే బ్రిటన్‌లోని ప్రతి పౌరుడి వెల 97,000 పౌండ్లుగా లెక్కవేశారు. గత మూడు సంవత్సరాలుగా బ్రిటన్ స్థిర, చరాస్థుల మొత్తం ఎంత అని లెక్కలు వేస్తున్నారు. ఈ లెక్కల్లో అప్పులను మినహాయించారు. మొత్తం ఆస్థిలో 59శాతం ఇండ్ల విలువే ఉందట.

- ఎంకెఆర్

"పవిత్ర ప్రేమ"

భాస్కర్ : గిరిజా రాజేష్ లాగా నేను ధనవంతుడిని కాను. అతడిలాగా నాకు కార్లు, బంగళాలు లేవు. విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెట్టలేను ఐనా పవిత్రమైన హృదయంతో నిన్ను ప్రేమిస్తున్నాను.

గిరిజ : అదిసరేగానీ... ఇంతకూ ఆ రాజేష్ ఎక్కడుంటాడో చెప్ప

- పెండెం జగదీశ్వర్

విజ్ఞాన వీచిక

ఎస్. వెంకట్రావు

శాస్త్రాలు విజ్ఞానశాస్త్రాలు



మొత్తం విజ్ఞాన శాస్త్రాన్ని భౌతిక శాస్త్రం, రసాయనిక శాస్త్రం, జీవ శాస్త్రం, సామాజిక శాస్త్రం అనే స్థూలమైన భాగాలుగా విడగొడితే ఒక్కో విభాగం పదార్థం యొక్క పరిణామంలో ఒక్కో దశను గురించి వివరిస్తుంది. కచ్చితంగా గీతలు గీయలేకపోయినా అర్థం చేసుకోడానికి స్థూలంగా చెప్పుకోవచ్చు.

భౌతికశాస్త్రం

భౌతిక శాస్త్రం పదార్థం యొక్క ప్రాథమిక సూత్రాలను మీకు వివరిస్తుంది. ఈ సూత్రాలు మారవు. మినహాయింపులూ ఉండవు. అవి అలా ఉంటాయంతే. అంటే అవి పరమ సత్యాలన్నమాట. ఉదాహరణకు:- శక్తి నాశనం కాదు, రూపాంతరం చెందుతుంది. ఇది శక్తి నిత్యత్వ సూత్రం. పదార్థమూ, శక్తీ ఒకటేనని మాక్స్ ప్లాంక్ క్వాంటమ్ సిద్ధాంతం, ఐన్‌స్టీన్ 'ఇ=ఎంసి స్క్వేర్' సూత్రం ద్వారా తెలిపారు. ప్రతి చర్యకూ సమానమైన ప్రతి చర్య ఉంటుందనేది మరో సూత్రం. ప్రతి వస్తువూ చలనంలోనే ఉంటుందనేది మరో సూత్రం. చలనం సాపేక్షమైనదని ఐన్‌స్టీన్ సాపేక్ష సిద్ధాంతం చెబుతోంది. పదార్థం-కాలం-దూరం ఈ మూడూ వేరువేరు కావని, ఒకటేననీ ఆయన చెప్పాడు. పదార్థానికి సంబంధించిన ఇటువంటి ప్రాథమిక సూత్రాలను భౌతిక శాస్త్రం చెబుతోంది.

రసాయనికశాస్త్రం

పదార్థానికి మూలమైన పరమాణువుల నిర్మాణాన్ని, పరమాణు కలయికల వల్ల ఏర్పడే అణువుల ధర్మాలను రసాయనిక శాస్త్రం చెబుతోంది. పదార్థ పరిణామంలో మరింత ఉన్నత దశకుచెందిన రూపాన్ని గురించి ఈ శాస్త్రం వివరిస్తుంది. పీడనం, ఉష్ణం వంటి భౌతిక స్థితులపై రసాయనిక ప్రక్రియలు ఆధారపడి ఉంటాయి. అంటే పదార్థం యొక్క ప్రాథమిక సూత్రాలు రసాయనాలకూ వర్తించినప్పటికీ భౌతిక స్థితులను బట్టి రసాయనిక చర్యలు మారుతూ ఉంటాయి. జీవుల గురించి అంటే మొక్కలు, జంతువులు గురించి చెప్పేది జీవశాస్త్రం. పదార్థం యొక్క మరింత ఉన్నత రూపాలే జీవులు. అందువల్ల పదార్థం యొక్క ధర్మాలే జీవులకూ వర్తిస్తాయి. అయితే జీవుల్లో అణువులు నిత్యం అనేక సంక్లిష్టమైన రసాయనిక చర్యలకు గురౌవుతుంటాయి. ఈ సంక్లిష్ట రసాయనిక చర్యల సమాహారమే జీవులలోని జీవన క్రియలు. అనేక వేల, లక్షల భౌతిక, రసాయనిక ప్రక్రియలు ఒక్కసారిగా జరుగుతూ వుండటం వల్ల, బాహ్య పర్యావరణంతో జీవులు నిత్యం ఇచ్చిపుచ్చుకుంటుండటం వల్ల వీటిన్నిటి ప్రభావం జీవన క్రియలపై నిత్యం పడుతుంది. అంటే జీవన క్రియలు అనేక రకాల పరిస్థితులను బట్టి అనేక రకాలుగా మారుతుంటాయన్న మాట.

మానవ మెదడూ పదార్థమే సుమా!

ఇక జీవ పరిణామంలో అత్యున్నత రూపం మానవుడు. అందువల్ల పదార్థం యొక్క ధర్మాలన్నీ మానవునికీ వర్తిస్తాయి. అయితే మానవుని దగ్గరకు వచ్చేసరికి పదార్థం మెదడుగా పరిణామం చెంది ఆలోచన అనే కొత్త రూపాన్ని తీసుకుంది. పరిసరాలనుండి తనను తాను వేరు చేసుకుని పరిశీలించుకునే జ్ఞానమే మానవుని ఆలోచనా జ్ఞానం. ఈ రకమైన ఆలోచనా జ్ఞానాన్ని సంతరించుకున్న మానవుడు ఆ జ్ఞానంతో తను ఏ పదార్థంనుండైతే పరిణామం చెందాడో ఆ పదార్థ సూత్రాలను, దాని పరిణామాన్ని తెలుసుకోవడం ప్రారంభించాడు. అవే నేడు అనేకానేక విజ్ఞాన శాస్త్ర విభాగాలైనాయి. మానవుడు ప్రకృతినుండి తనకు కావలసిన ఆహారం, ఇతర వస్తువులను సేకరించుకోవడంలో ప్రకృతికీ, మానవులకూ మధ్య అనేక సంబంధాలేర్పడ్డాయి. ఈ సంబంధాలనుండి సంస్కృతి, సంప్రదాయం, పరిపాలనకు సంబంధించిన అనేక సంస్థలు ఏర్పడ్డాయి. ఇవన్నీ కలిసి మానవ సమాజం ఏర్పడింది. వాటన్నిటినీ వివరించేవే సామాజిక శాస్త్రాలు. అందువల్ల పదార్థానికి చెందిన చలన సూత్రాలే సమాజానికి వర్తిస్తాయి. అందుకే సామాజిక శాస్త్రాలు కూడా విజ్ఞాన శాస్త్రాలు అయినాయి. అయితే పదార్థం పరిణామం చెందుతున్నప్పుడు పదార్థ చలన సూత్రాలు కూడా నిర్ధి దశలకు అనుగుణంగా మారుతుంటాయి. అందుకే భౌతిక శాస్త్ర సూత్రాలు వేరుగా, రసాయనిక శాస్త్రం వేరుగా, జీవ శాస్త్రం, సామాజిక శాస్త్రాలూ వేరువేరుగా కనిపిస్తాయి.



మరి పదార్థమంతా ఒకటే అయినప్పుడు పదార్థం యొక్క వివిధ పరిణామ దశలనుగురించి తెలిపే శాస్త్రం ఏమైనా ఉందా? ఉంది. అదే తత్వ శాస్త్రం. ఫిలాసఫీ అంటారు ఇంగ్లీషులో. తత్వశాస్త్రం పదార్థ పరిణామం గురించి, దాని చలనాన్ని గురించి తెలుపుతుంది కనుక ఇది శాస్త్రాలకే శాస్త్రం. ☆

కొత్త పుస్తకాలు

మావో జీవితం

'మావో' 'బాల్య జీవితం' గురించిన విశేషాలు సామాన్యులకు సైతం అర్థమయ్యేంత సులభంగా ఈ "మావో జీవితం" పుస్తకాన్ని ప్రచురించారు.

మార్క్స్ వంటి కమ్యూనిస్టు యోధుల జీవిత చరిత్రపై వచ్చినంత విస్తృత రచనలు 'మావో' పై రాలేదు. ఆ లోటును పూడ్చుతూ మావో సన్నిహిత మిత్రులు, లాంగ్ మార్చ్‌లో ఆయన సహాయకులుగా ఉన్నవారి జ్ఞాపకాలు ఈ పుస్తకం నిండా పరుచుకున్నాయి.

మావో జీవితం

ఎడ్గార్ స్నో, చెన్ చాంగ్ ఫెంగ్
ఝూంగ్ వెంగ్జియన్
మావో ఆక్సింగ్, షావోహువ
వెల రూ. 30/- పేజీలు :101
ప్రతులకు - ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలలో దొరుకును

ఒక సాధారణ కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి అత్యున్నత స్థాయికి చేరాలంటే ఏవిధమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉండాలో ఈ పుస్తకం చెబుతుంది. ఒక వ్యక్తి ఏ విధంగా తనను తాను మల్చుకోవాలో 'గైడ్' చేస్తున్నట్లుగా అన్పిస్తుందీ పుస్తకం చదువుతుంటే. ముఖ్యంగా ఒక ఆశయానికీ, మాటకీ నిబద్ధుడైన ఓ వ్యక్తిని మరింత పదును పెడ్తుందీ పుస్తకం. మావోజీవితం నిండా వెలుగురేఖలు లేవు. అక్కడక్కడా చీకట్లు... కొన్ని సందర్భాల్లో చిమ్మచీకట్లు కమ్ముకున్న సందర్భాలూ ఉన్నాయి. తన అత్త మరణవార్త, అత్యంత ప్రియంగా పెంచుకున్న కొడుకు ఆన్యింగ్ కొరియా యుద్ధంలో మరణించడం వంటి సంఘటనలు 'మావో'ను కుంగదీశాయి. చాలాకాలం మావో పుత్రశోకంతో కుమిలిపోయారు. అంత బాధలోనూ మావో తన సోదరికి ధైర్యం చెప్పారు. "నా కొడుకయినంత మాత్రాన యుద్ధంలో చనిపోకూడదని ఎక్కడా లేదు. ఈ రోజు నుండి నీవు నా పెద్ద కూతురివి" అంటూ బరువెక్కిన కళ్లతో ఆమెనోదార్చిన సంఘటన పుస్తకానికి వన్నెతెచ్చింది.

ఎర్రసైన్యం పెరుగుదల గురించిన విషయాలు విశ్లేషణత్మకంగా ఉన్నాయి. అవసరానికి తగ్గ ఎత్తుగడలే కమ్యూనిస్టులకు ఆయువు పట్టంటారు. ఈ వ్యూహరచనల్లో మావో పెట్టింది పేరు అని చెప్పడానికి అనేక సంఘటనలను, చైనా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ సందర్భాన్ని ఈ పుస్తకమందించింది. లాంగ్‌మార్చ్‌లో మావో వేసిన ఎత్తుగడలు చైనా భవిష్యత్తును సమూలంగా మార్చాయనడంలో సందేహం లేదు.

సామ్రాజ్య వాదాన్ని మావో అడుగడుగునా వ్యతిరేకించారు. యావత్ చైనా యువతను లాంగ్‌మార్చ్‌లో నడిపించారు. చైనాను ఓ మహోన్నత స్థితికి తీసుకొచ్చారు. 'మానసికశక్తి' వ్యాస రచనతో భావవాదిగా మొదలైన మావోజీవితం భౌతికవాదిగా, చైనా భవిష్య దార్శికునిగా ఎదిగిన తీరును వివరించిన విధానం చదివించేట్లుగానూ, సరళంగానూ ఉంది. ఇంత మంచి పుస్తకాన్నందించిన 'ప్రజాశక్తి బుక్ హౌస్' వారు అభినందనీయులు.

- వేము

"పక్షిసుందరీ... ఓ గబ్బిలమా"

1940లో తెలుగు సాహిత్యాన్ని భావకవిత్వం ఉర్రూతలూగించింది. దాన్ని కాదని అట్టడుగువర్గాల భావాలను కవిత్వీకరించడమంటే ఏటికి ఎదురీదడమే! అరుంధతీపుత్రులను ఊరికి దూరంగా ఉంచడాన్ని వ్యతిరేకిస్తూ 'గబ్బిలం' అనే ఖండకావ్యాన్ని రాశారు. ఆనాడు అరుంధతీయులు... జనావాసానికి దూరంగా జీవనాన్ని సాగిస్తూ, వెట్టి చేస్తూ... దుర్భరంగా జీవించారు. అదేమాట జాషువా ఇలా అంటారు. వాడు చెమ్మటలోడ్చి ప్రపంచమునకు / భోజనము బెట్టు వానికి భుక్తి లేదు నిజమే... తన రెక్కల కష్టంతో గాదెల్ని నింపినవాడికే... మింగడానికి నాలుగు మెతుకుల్లేవు. తన బాధలను, తన జాతి గోడును గబ్బిలానికి చెప్పి, కైలాసంలోని శివునికి చేరవేయమని వేడుకున్నాడు జాషువా. అట్టడుగు వర్గాల కష్టాలతోనూ, చెమటతోనూ తన కావ్యాన్ని నింపలేదు. తెలుగు జాతి ఔన్నత్యాన్నీ, నాటి రాజుల, కవుల ప్రతిభను కళ్లకు కట్టినట్లుగా చెప్పారు.

కవి తన బాధలను నివేదించడానికి గబ్బిలాన్నెంచుకున్నారు. దీనికో కారణముంది. ఏ వర్గానికీ చెందకపోవడం.. వెలుగుకు దూరమై చీకట్లో జీవించడం, అటు పక్షి, ఇటు క్షీరద లక్షణాలు గబ్బిలానికున్నాయి. ఆనాటి అరుంధతీయులు కూడా ఊరికి దూరంగా చీకట్లో మగ్గుతూ జీవనాన్ని సాగించేవారు. ఈ కావ్యానికి 'గబ్బిలం' అని పేరు పెట్టడంలో జాషువా ప్రతిభతో పాటుగా విషయ గాఢతను నిరసనగా చెప్పడం కన్పిస్తుంది.



జాషువ రచనలు

రెండవ సంపుటం
వెల : 80/-.
పేజీలు : 207
ప్రతులకు :
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, అన్ని బ్రాంచీలలో దొరుకును

"వాని తల మీదబులిమిన పంకిలమును / గడిగి కరుణింపలేదయ్యె గగనం గంగ" అంటూ జాషువా తన నిరసన జ్వాలను వెలిగించాడు. అంతటితో ఆగక "నాల్గు పడగల హైందవ నాగరాజు" అంటూ తన జాతిని నాటి హైందవ సంస్కృతి ఎంత అధ:పాతాళానికి తొక్కిందో వ్యంగ్యంగా చెప్పారు.

గబ్బిలాన్ని పక్షి సుందరీ అంటూ ఆప్యాయంగా పిలిచి, తన దైన్య స్థితిని చెప్తూ "నీవు నావలె బుట్టు బానిసవు కావు/నెన్నిదేశాలు తిరిగినా నేమీ నీకు" అంటారు. చీకట్లో మగ్గే గబ్బిలమంతా స్వేచ్ఛ కూడా నాటి అరుంధతీయులకు లేకపోవడం 'మనిషిగా' ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరాన్ని జాషువా తన 'గబ్బిలం' కావ్యంలో చెప్పారు.

బాల్యంలో చదువుకోవడానికీ, కనీసం కడుపు నిండా తినడానికీ నోచుకోలేనితనం నుంచి యావత్ ఆంధ్ర దేశాన్ని తన కవితాశక్తితో తనవైపుకు మళ్లించుకున్న జాషువా రచనలు నేటి తరానికి ఎంతైనా అవసరం. ఆ గుర్తెరిగి 'విశాలాంధ్ర' వారు జాషువా కావ్యాల్ని మూడు సంపుటాల్లో తీసుకురావాలనే తలంపు హర్షించదగ్గది. ఆ క్రమంలోనే మొదటి సంపుటంగా ఈ 'గబ్బిలం' రావడం సాహితీ లోకానికి మరోసారి అందొచ్చిన కానుక.

సైదులు ఐనాల

క్యారెట్ పుడ్డింగ్

కావలసిన వస్తువులు

క్యారెట్	:	అరకిలో
పంచదార	:	పావు కిలో
నెయ్యి	:	150 గ్రాములు
పాలు	:	పావు లీటరు
యాలకులు	:	నాలుగు
జీడిపప్పు	:	పది గ్రాములు
కిస్‌మిస్	:	ఐదు గ్రాములు

తయారుచేసే విధానం

క్యారెట్‌ను శుభ్రంగా కడిగి పైన చెక్కు తీయాలి. సన్నగా తురుముకోవాలి. మూకుడులో రెండు స్పూన్లు నెయ్యి వేసి క్యారెట్ కోరు సన్నటి సెగపై వేయించి పాలు పోసి ఉడికించాలి. క్యారెట్ పాలు బాగా మెత్తగా ఉడికిన తరువాత పంచదార కూడా కలిపి మరలా ఉడికించాలి. కాస్త నెయ్యి వేసి పుడ్డింగ్ పొడిపొడిగా అయిన తరువాత యాలకుల పొడి కలపాలి. నేతిలో వేయించిన తరువాత జీడిపప్పు, కిస్‌మిస్ వేసి కలిపి దించాలి. చల్లారిన తరువాత ఇది రెండు మూడు రోజులు ఉంటుంది. చాలా రుచిగా ఉంటుంది. ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.

రుచి

మైదాపిండితో తీపి దోసెలు

కావలసిన వస్తువులు

మైదా	:	పావు కిలో
కోడిగుడ్లు	:	రెండు
నూనె	:	వంద గ్రాములు
పాలు	:	పావు లీటరు
పచ్చి కొబ్బరి	:	ఒక చిప్ప
బెల్లం	:	పావు కిలో
ఏలకులు	:	నాలుగు

తయారుచేసే విధానం

కోడిగుడ్లను బాగా గిలకొట్టాలి. మైదా పిండిని జల్లించుకోవాలి. బెల్లం తరగాలి. ఏలకులు పొడి కొట్టుకోవాలి. వీటన్నింటినీ పాలు పోసి కలపాలి. కొబ్బరి కూడా తురిమి కలపాలి. పొయ్యిమీద పెనం పెట్టి నూనె వేసి అట్టులాగా పోసుకోవాలి. వీటిని వేడి మీదే తినాలి. అర్జెంట్‌గా కావాలంటే ఈ వంటకం చేసుకుంటే బాగుంటుంది. దీనికి చట్నీ అక్కర్లేదు. అందరూ ఇష్టంగా తింటారు.

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీక్కూడా వీళ్లలాగా కలం స్నేహం చెయ్యాలని వుందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకుని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్ ఫొటోను అతికించి పోస్టు చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలూ చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్: కలం స్నేహం, **బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.**

పేరు : దుబ్బ రాజేష్
వయసు : 13 సం॥
చదువు : 8వ తరగతి
హాబీలు: పుస్తకాలు చదవడం, క్రికెట్ ఆడడం, టీవీ చూడడం
స్కూలు : కేంద్రీయ విద్యాలయం
చిరునామా : దుబ్బ రాజేష్, సన్నాఫ్ డి.భాస్కరరావు, క్వార్టరు నెం. 128/ఎఫ్, సి.ఐ.ఎస్.ఎఫ్. న్యూ కాంప్లెక్స్, విశాఖపట్నం -31.

పేరు : ఎస్‌డి. సాజిరా
వయసు : 6 సం॥
చదువు : యుకెజి
స్కూలు : విజయ రాణి హైస్కూల్
హాబీలు: పాటలు పాడడం, డ్రాయింగ్ వేయడం, చదువుకోవడం
చిరునామా : ఎస్‌డి. సాజిరా, డాటరాఫ్ సలాం, ఇం.నెం: 11-22/39, హనుమాన్ పేట, కంచికచర్ల- 521180.

పేరు : బి.ఆర్.వి.ఎస్.ఎస్. సాయిశ్రీ
వయసు : 6 సం॥
చదువు : 2వ తరగతి
స్కూలు : ప్రశాంతి నికేతన్
లక్ష్యం : ఐపిఎస్ ఆఫీసర్ కావడం
హాబీలు: డాన్స్ చేయడం, పుస్తకాలు చదవడం, చిన్న పిల్లలను ఆడించడం, అమ్మమ్మ, తాతయ్య చెప్పే కథలు వినడం
చిరునామా : బి.ఆర్.వి.ఎస్.ఎస్. సాయిశ్రీ, ప్రశాంతి నికేతన్, అనకాపల్లి, విశాఖ జిల్లా.

పేరు : జి.లింగం
వయసు : 12 సం॥
చదువు : 8వ తరగతి
హాబీలు: నేస్తాలతో గడపడం, క్రికెట్ ఆడడం
స్కూలు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
లక్ష్యం : శాస్త్రవేత్త కావడం (లెక్కలులో)
చిరునామా : జి. లింగం, సన్నాఫ్ రాములు, ఇం.నెం: 2-91, పర్వతాపూర్, కొందుర్గ, మహబూబ్‌నగర్.

పేరు : ఎం.మధు
వయసు : 13 సం॥
చదువు : 8వ తరగతి
హాబీలు: పుస్తకాలు చదవడం, క్రికెట్ ఆడడం, టీవీ చూడడం, నేస్తాలతో కబుర్లు చెప్పడం, కుక్కపిల్లలతో ఆడుకోవడం
స్కూలు : సరస్వతీ విద్యాలయం
చిరునామా : ఎం.మధు, మొరిరాల, ఆత్మకూర్, నల్లగొండ.

పేరు : బి.రమేష్
వయసు : 17 సం॥
చదువు : 9వ తరగతి
హాబీలు: రేడియో వినడం, కథల పుస్తకాలు చదవడం
స్కూలు : ప్రభుత్వ ఉన్నత పాఠశాల
లక్ష్యం : పోలీస్ కావడం
చిరునామా : బి.రమేష్, సన్నాఫ్ బాలయ్య, సీతానగర్, అల్లాదుర్గ, ఆందోల్, మెదక్-502269.

పేరు : ఇ.శ్రీను
వయసు : 14 సం॥
చదువు : 10వ తరగతి
హాబీలు: పాటలు పాడడం
స్కూలు : జిల్లా పరిషత్ ఉన్నత (బాలుర) పాఠశాల
లక్ష్యం : కంప్యూటర్ ఇంజనీర్ కావడం
చిరునామా : ఇ.శ్రీను, సన్నాఫ్ ఇ.పూర్య, వెంకటాపూర్ తాండ, కల్వకుర్తి, మహబూబ్‌నగర్.